https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే చాటింపు

సారథ్యంలో

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 47 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ బుధవారం,నవంబర్,18, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-



ఉత్తరాఖండ్‌లో లోయలో పడిన బస్సు..

ఆరుగురు దుర్మరణం

- టెహ్రీ గర్వాల్ జిల్లాలో తెల్లవారుజామున ఘటన
- సహాయక చర్యలు చేపట్టిన ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు




డెహ్రాడూన్, నవంబర్ 17: ఉత్తరాఖండ్‌లో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సుమారు 30 నుంచి 35 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి వంతెనపై నుంచి 100 మీటర్ల లోతైన లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో కనీసం ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. ఈ బస్సు హరిద్వార్ నుంచి చమోలికి బయలుదేరింది. ఈరోజు తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో టెహ్రీ గర్వాల్ జిల్లాలోని గూలార్ బజార్ సమీపంలోకి రాగానే అదుపుతప్పి గూలార్ వంతెన కింద ఉన్న లోయలోకి దూసుకెళ్లింది. సమాచారం అందుకున్న వెంటనే ఎస్‌డీఆర్ ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. లోయలో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసేందుకు అధికారులు తీవ్రంగా శ్రమిం చారు. ఈ ప్రమాదంలో గాయపడిన సుమారు 20 మందిని వెలికితీసి, అంబులెన్సుల ద్వారా సమీప ఆసుపత్రులకు తరలించారు. టెహ్రీ జిల్లా మేజిస్ట్రేట్ నితికా ఖండేల్వాల్, ఎస్ఎస్పీ శ్వేతా చౌబే వంటి ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు.

ఈ ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపా రు. గాయపడిన వారు త్వరగా కోలుకోవా లని ప్రార్థిస్తున్నట్లు ఆయన ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు.

పోటీ కాదు, సహకారమే మన భవిష్యత్తు

ఆసియాన్ సదస్సులో ప్రధాని మోదీ



- భారత్ అభివృద్ధి, ఆసియాన్ శ్రేయస్సు ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయన్న మోదీ
- ‘యాక్ట్ ఈస్ట్’ విధానంతో ఇరుపక్షాల మధ్య బంధం మరింత బలోపేతం
- వికసిత భారత్ 2047, ఆసియాన్ విజన్ 2045 లక్ష్యాలు కీలకం
- ప్రస్తుత ప్రపంచానికి శాంతి, స్థిరత్వం ఎంతో అవసరమని వ్యాఖ్య

న్యూఢిల్లీ,నవంబర్,17 : భారత్ అభివృద్ధి, ఆసియాన్ దేశాల శ్రేయస్సు ఒకదానితో ఒకటి గాఢంగా ముడిపడి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇరుపక్షాల భవిష్యత్తును పోటీతత్వం కాకుండా సహకారం నిర్దేశించాలని ఆయన పిలుపునిచ్చారు. మనీలాలో జరిగిన 23వ ఇండియా–ఆసియాన్ సదస్సులో మోదీ ప్రసంగించారు. భారత్, ఆసియాన్ దేశాలు కలిస్తే ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగో వంతు ఉంటాయని మోదీ గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో మన భవిష్యత్తును పోటీతో కాకుండా సహకారంతో తీర్చిదిద్దుకోవడం చాలా అవసరమన్నారు. రాబోయే సంవత్సరాల్లో ‘వికసిత భారత్ 2047’, ‘ఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045’ మన ఉమ్మడి ఆకాంక్షలను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా తమ ‘యాక్ట్ ఈస్ట్’ విధానం భారత్–ఆసియాన్ సంబంధాలకు కొత్త ఊపునిచ్చిందని మోదీ తెలిపారు. తమ భాగస్వామ్యం కేవలం సాంస్కృతిక వారసత్వానికే పరిమితం కాకుండా, డిజిటల్, రక్షణ, అంతరిక్షం వంటి కొత్త రంగాల్లోకి విస్తరిస్తోందని వివరించారు. 2014 నుంచి ప్రజా సంబంధాలను బలోపేతం చేసేందుకు 100కు పైగా కార్యక్రమాలు చేపట్టామని, 250 క్విక్ ఇంపాక్ట్ ప్రాజెక్టులు ప్రారంభించామని, 10,000కు పైగా స్కిల్ బిల్డింగ్ స్కాలర్‌షిప్‌లు అందించామని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోం దని, శాంతి, స్థిరత్వం గతంలో కంటే ఇప్పుడు ఎంతో అవసరమని మోదీ అన్నారు. ఈ నేపథ్యంలో ‘మన భవిష్యత్తును కలిసి నిర్మించుకుందాం’ అనే ఈ ఏడాది సదస్సు థీమ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని చెప్పారు. ఈ సందర్భంగా, సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ రొమాల్డెజ్ మార్కోస్ జూనియర్‌కు మోదీ అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

మోదీ చాలా ‘టఫ్ మ్యాన్’.. క్వాడ్ వేదికగా భారత ప్రధానిపై ట్రంప్ వ్యాఖ్యలు

వాషింగ్టన్,నవంబర్,17 : ఫిలిప్పీన్స్‌లోని మనీలా వేదికగా జరిగిన క్వాడ్ దేశాల సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల తర్వాత, ఆసియాన్ సదస్సు సందర్భంగా జరిగిన ఈ భేటీలో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాధినేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీని ‘టఫ్ మ్యాన్’ (చాలా గట్టి వాడు)గా అభివర్ణించారు. గతంలోనూ పలు అంతర్జాతీయ వేదికలపై మోదీ ‘టఫ్ నెగోషియేటర్’, తనకంటే చాలా బెటర్ అని ట్రంప్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో క్వాడ్ భాగస్వామ్యాన్ని ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన కూటమిగా ట్రంప్ అభివర్ణించారు.



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలతో

సీఎం చంద్రబాబు భేటీ

రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుపై చర్చ
తుపాను నష్టాలకు ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి
నష్టానికి సంబంధించిన నివేదికలు ఇప్పటికే పంపామని వెల్లడి



న్యూఢిల్లీ,నవంబర్,17 : సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఆయన కేంద్ర మంత్రితో చర్చించారు. ముఖ్యంగా రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టు ప్రతిపాదనలు అమలు చేసే అంశంపై నిర్ణయం తీసుకోవాలని, తుపానుల వల్ల నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అలాగే, ఇటీవల రాష్ట్రంలో అర్నబ్, మురను తుపానులతో పాటు ఎల్‌నినో ప్రభావం వల్ల జరిగిన నష్టం గురించి నిర్మలా సీతారామన్‌కు వివరించారు. తుపానుల నష్ట అంచనాలకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికలను ఇప్పటికే కేంద్రానికి పంపామనిగుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. అధికారిక సమావేశం అనంతరం, సీఎం చంద్రబాబు ఢిల్లీలో ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా నివాసంలో జరిగే ఒక శుభకార్యానికి హాజరుకానున్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత రాత్రికి ఆయన అమరావతికి తిరిగి పయనం కానున్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోకు మూడేళ్లు..

శూన్యహస్తంగా మారిన అభయహస్తం

- కాంగ్రెస్ మేనిఫెస్టోను మోసాల చిట్టాగా అభివర్ణించిన హరీశ్‌రావు
- పవిత్ర గ్రంథాల మీద చేసిన ప్రమాణాలను గాలికొదిలేశారని విమర్శలు
- 38 క్యాబినెట్ భేటీలు జరిగినా 6 గ్యారెంటీలకు చట్టబద్ధత ఏదని ప్రశ్న
- ఇచ్చిన హామీలపై రేవంత్ రెడ్డి, ఖర్గే సమాధానం చెప్పాలని డిమాండ్
- మోసపూరిత పాలనపై ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని వ్యాఖ్య

హైదరాబాద్,నవంబర్,17 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత టి.హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సరిగ్గా మూడేళ్ల క్రితం విడుదల చేసిన మేనిఫెస్టోను మోసాల చిట్టాగా మార్చేశారని ‘ఎక్స్’ వేదికగా మండిపడ్డారు. ప్రజలకు అండ గా ఉంటామని చెప్పిన ‘అభయహస్తం’ కాస్తా, నేడు ప్రజలకు ఏమీ ఇవ్వని ‘మొండిహస్తం’, ‘శూన్య హస్తం’గా మారిపోయిందని ఎద్దేవా చేశారు. మల్లికార్జున ఖర్గే సమక్షంలో మేనిఫె స్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి పవిత్ర గ్రంథాలతో సమానంగా భావించి ప్రతి హామీని అమలు చేస్తామని నాడు రేవంత్ రెడ్డి ప్రమాణం చేశారని హరీశ్‌రావు అన్నారు. మూడేళ్ల గడిచినా ఒక్క హామీ కూడా నెరవేరలేదని ఆరోపించారు. ఓట్లేసిన ప్రజలనే కాకుండా ప్రమాణం చేసిన పవిత్ర గ్రంథాలను కూడా కాంగ్రెస్ మోసం చేసిందని దుయ్యబట్టారు. గాంధీభవన్‌లో ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేకపోయారో రేవంత్ రెడ్డి, ఖర్గే, శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తొలి మంత్రివర్గ సమావేశంలోనే ‘ఆరు గ్యారెంటీ’లకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్, ఇప్పటివరకు 38 క్యాబినెట్ భేటీలు నిర్వహించినా ఎందుకు ఆ పని చేయలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. హామీలను ఎగ్గొట్టి ప్రజలను వంచించడమే కాంగ్రెస్ ఏకైక విజయమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మోసపూరిత విధానాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



పంజాబ్‌లో మరో పోలీసు హత్య..

చండీగఢ్, నవంబర్ 17: పంజాబ్‌లో పోలీసులపై వరుస దాడులు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే ఐదుగురు పోలీసులు హత్యకు గురవ్వగా.. తాజాగా మరొకరు ప్రాణా లు కోల్పోయారు. విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. ఆయన ఇంటికి వెళ్లేందుకు ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై లిఫ్ట్ ఇచ్చారు. ఆ తర్వాత కొన్ని గంటలకే తీవ్ర బుల్లెట్ గాయాలతో మృతిచెందారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే, ‘తెహ్రీక్–ఎ–తాలిబాన్ హిందుస్థాన్’ ఉగ్రవాద సంస్థే ఈ హత్యకు పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సుజాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన టెక్నికల్ సర్వీసెస్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ వినోద్ కుమార్ (42) వైర్‌లెస్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. శిక్షణ కోసం ఆయన ఇటీవల సంగ్రూర్ వెళ్లారు. ఆదివారం రాత్రి తిరిగి సుజాన్‌పూర్‌కు చేరుకున్నారు. తన సోదరుడికి ఫోన్ చేసి బైపాస్ ప్రాంతానికి వచ్చి తీసుకెళ్లాలని కోరారు. దీంతో ఆయన సోదరుడు అక్కడికి వెళ్లగా.. వినోద్ కుమార్ ఎక్కడా కనిపిం చలేదు.

పాకిస్థాన్‌తో దోస్తీ మళ్లీ మొదలా?

మోదీ సర్కార్ నిర్ణయంపై కాంగ్రెస్ ఫైర్!

ఢిల్లీ వేదికగా జరిగే ఎస్సీవో సదస్సుకు పాక్‌కు కేంద్రం ఆహ్వానం
సదస్సుకు హాజరుకానున్నట్లు ప్రకటించిన పాక్ మంత్రి ముసాదిక్ మాలిక్



న్యూఢిల్లీ,నవంబర్,17 : షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సదస్సుకు పాకిస్థాన్‌ను ఆహ్వానించడంపై దేశీయంగా తీవ్ర రాజకీయ దుమారం రేగింది. ఢిల్లీలోని పురానా ఖిలా వేదికగా నవంబర్ 20 నుంచి 22 వరకు జరగనున్న ‘ఎస్సీవో సివిలైజేషనల్ డైలాగ్’ సదస్సులో పాల్గొనాలంటూ కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌కు ఆహ్వానం పంపింది. అందుకు ఆ దేశం అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏంటంటూ విపక్షాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నాయి. గత మే నెలలో ‘ఆపరేషన్ సింధూర్’ సైనిక చర్యల తర్వాత పాకిస్థాన్ మంత్రి స్థాయి ప్రతినిధికి భారత్ ఆహ్వానం పలకడం ఇదే తొలిసారి. దీంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఎస్సీవో నియమావళి ప్రకారం అన్ని సభ్య దేశాలకూ ఆహ్వానాలు పంపినట్లే పాకిస్థాన్‌కూ పంపినట్లు అక్టోబర్ 28న కేంద్రం ప్రకటించింది. ఈ సదస్సుకు పాకిస్థాన్ వాతావరణ మార్పుల శాఖ మంత్రి ముసాదిక్ మాలిక్ హాజరవుతారని ఆ దేశ విదేశాంగ శాఖ వెల్లడించింది. కేంద్రం నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పహల్గామ్‌లోని బైసరన్‌లో మతం పేరుతో ప్రజలను లక్ష్యంగా చేసుకుని ఊచకోత కోసిన ఉగ్రదాడి తర్వాత ఇప్పటివరకు ఏం మారిందని పాకిస్థాన్‌కు ఆహ్వానం పంపారంటూ కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ కేంద్రాన్ని నిలదీశారు. ఎస్సీవో బహుళపక్ష వేదిక అయినప్పటికీ, భారీ ఉగ్రదాడి జరిగిన తర్వాత ప్రభుత్వ వైఖరిలో వచ్చిన మార్పు ఏంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఖరీదైన మద్యం బాటిళ్లలో చీప్ లిక్కర్..

హైదరాబాద్‌లో ఖరీదైన మద్యం బ్రాండ్ల పేరిట సాగుతున్న భారీ మోసాన్ని ఎక్సైజ్ అధికా రులు బట్టబయలు చేశారు. ఖరీదైన మద్యం సీసాలలో చీప్ లిక్కర్ నింపి మార్కెట్లో విక్రయిస్తున్న ముఠా గుట్టును ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఈ అక్రమ దందాకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.వివరాల్లోకి వెళితే.. శంషాబాద్ పరిధిలోని శాతరాయిక చెందిన అశోక్ అనే వ్యక్తి గతంలో ‘బగ్గా డిస్టిలరీ’లో పనిచేశాడు. అనంతరం క్యాబ్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తు న్నాడు.



కోనసీమలో మళ్లీ గ్యాస్ లీక్..

భారీ శబ్దాలతో ఉలిక్కిపడ్డ జనం

అమరావతి,నవంబర్,17 : అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మరోసారి గ్యాస్ లీక్ తీవ్ర కలకలం సృష్టించింది. మామిడికుదురు మండలం నగరం గ్రామంలోని తాడివారి మెరక వద్ద ఓఎన్జీసీకి చెందిన సీఎన్‌జీ గ్యాస్ పైప్‌లైన్ నుంచి గ్యాస్ లీకైంది. భారీ శబ్దాలు రావడంతో సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. వివరాల్లోకి వెళ్తే, ఓఎన్జీసీ గతంలో మూసివేసిన ఒక బావి వద్ద రీ డ్రిల్లింగ్ పనులు చేపట్టింది. ఈ క్రమంలో ఒక్కసారిగా భారీ శబ్దంతో గ్యాస్ బయటకు వెలువడటం ప్రారంభమైంది. సమాచారం అందుకున్న వెంటనే ఓఎన్జీసీ నిపుణుల బృందం సంఘటనా స్థలానికి చేరుకుని, గ్యాస్ లీకేజీని అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఈ ఏడాది జనవరి 5వ తేదీన మలికిపురం మండలం ఇరుసుమండలోనూ ఇదే తరహాలో భారీ బ్లో అవుట్ ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ అలాంటి ప్రమాదమే పునరావృతం కావడంతో కోనసీమ వాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తరచూ ఓఎన్జీసీ, గెయిల్ సంస్థల పైప్‌లైన్ల నుంచి గ్యాస్ లీకులు జరుగుతున్నాయని, తమ ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.



వరి ధాన్యం రాశులతో.. కళకళలాడుతున్న మార్కెట్ యార్డు

-యార్డులో ధాన్యం వేసేందుకు స్థలం లభించక రైతుల ఇక్కట్లు... -ప్రతినిత్యం దాదాపు పదివేల బస్తాలకు పైగా వరి ధాన్యం విక్రయానికి రాక... -నారాయణపేట మార్కెట్ యార్డులో వరి ధాన్యానికి లభిస్తున్న మంచి ధర... -రైతుల ఆనందం... -ఆర్ఎన్ఆర్ కింటల్ ధర రూ. 2,309 నుంచి 4,006... -ఇతర ప్రాంతాల నుంచి ఖరీదారులు రాక... దాదాపు పది రోజుల నుంచి మార్కెట్ యార్డులో పెద్ద ఎత్తున విక్రయానికి వస్తున్న వరి ధాన్యం...






నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి ధాన్యాన్ని విక్రయించేందుకు రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వేసేందుకు స్థలం లభించని పరిస్థితి ఏర్పడింది..! ఈ పరిస్థితి దాదాపు పది రోజుల నుంచి ఉంది..! చిన్నపాటి స్థలం దొరికిన ఆ స్థానంలోనే తమ ధాన్యాన్ని ఉంచుకొని విక్రయిస్తున్నారు.కానీ యార్డు కెపాసిటీకి మంచి ప్రస్తుతం ధాన్యం విక్రయానికి రావడంతో యార్డులో ఏ వైపు చూసినా వరి ధాన్యం కుప్పలు, బస్తాలు దర్శనమిస్తున్నాయి..!వర్షా భావ పరిస్థితుల్లో కూడా వరి ధాన్యం పెద్ద ఎత్తున విక్రయానికి రావడంతో ఖరీదుదారులు, వ్యాపారస్తులు,మార్కెటింగ్ అధికారులు ఆశ్చర్యపోతున్నారు..!

వరి ధాన్యంతో నిండుకున్న మార్కెట్ యార్డు...

నారాయణపేట పరిసరాల గ్రామాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున వరి ధాన్యం నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో విక్రయించేందుకు రైతులు తీసుకొస్తున్నారు. దాంతో యార్డులో ఎక్కడ చూసినా వరి ధాన్యం కుప్పలు,బస్తాలు దర్శనమిస్తున్నాయి.మార్కెట్ యార్డులోకి వెళ్లినవారు కాలు తీసి కాలు పెట్టాలన్న వరి ధాన్యం కుప్పలపై వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని పరిశీలిస్తే మార్కెట్ యార్డులో ఏ మేరకు వరి ధాన్యం విక్రయానికి వచ్చిందో స్పష్టమవుతుంది.ప్రతినిత్యం పదివేల బస్తాలకు పైబడి వరి ధాన్యం విక్రయానికి వస్తున్నట్లు మార్కెట్ యార్డు అధికారుల వివరాల ప్రకారం తెలుస్తుంది. మార్కెట్ యార్డు ను మంగళవారం డీకే చాటింపు ప్రతినిధి సందర్శించగా పై దృశ్యాలు కానవచ్చాయి. పెద్ద ఎత్తున వరి ధ్యానం కుప్పలు, బస్తాలతో మార్కెట్ యార్డు కళకళలాడింది. మంగళవారం9,963 బస్తాల ఆర్ఎన్ఆర్ రకం వరి ధాన్యం విక్రయానికి వచ్చింది. క్వింటాలుకు రూ.4 వేల వరకు ధర పలికింది. తెలంగాణలో వరి ధాన్యం ధరలు బహిరంగ మార్కెట్లో రికార్డు స్థాయికి చేరాయి. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు ఇది భారీ ఆర్థిక ఊరటనిస్తోంది.

నారాయణపేట వ్యవసాయ మార్కెట్లో వరి ధాన్యం రకం రికార్డు స్థాయిలో క్వింటాల్కు రూ.4000 వరకు ధర పలికి సరికొత్త గరిష్టాన్ని నమోదు చేసింది.మంగళవారం ఆర్ఎన్ఆర్ రకం వరి ధాన్యం 2,309 నుంచి 4,006 క్వింటాల్ ధర పలికింది.ఈ స్థాయిలో ధర ఎప్పుడు చూడలేదని పలువురు రైతులు పేర్కొంటున్నారు. అలాగే ఈనెల16న 2,523-3,966 ధర పలికింది. రోజురోజుకు ధరలు పెరుగుతూ ఉన్నాయి.

వరి సాగు తగ్గిన...

గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వరి సాగు తగ్గిపోవడం..ఎల్ నినో ప్రభావం చూయించిన వరి ధాన్యం మాత్రం పెద్ద ఎత్తున విక్రయానికి వస్తుంది.

ఇతర ప్రాంతాల నుంచి ఖరీదుదారులు రాక

నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో 6 మంది ఖరీదారులు ఉన్నారు. ప్రస్తుతం రోజువారిగా పెద్ద ఎత్తున వరి ధాన్యం విక్రయానికి వస్తున్న నేపథ్యంలో స్థానిక ఖరీదారులతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని రైచూర్, సురపూర్,తెలంగాణ రాష్ట్రంలోని నిజాంబాద్ తదితర ప్రాంతాల నుంచి(ప్రైవేట్ వ్యాపారులు వరి ధాన్యాన్ని ఖరీదు చేస్తున్నారు.దాంతో టెండర్లో క్వింటాల్ ధర పోటాపోటీగా పెరిగేందుకు అవకాశం ఏర్పడింది.ఇతర ప్రాంతాలకు చెందిన ఖరీదారులు ప్రతిరోజు పెద్ద ఎత్తున వరి ధాన్యాన్ని ఖరీదు చేసి..ఆ ధాన్యాన్ని లారీలకు లోడ్ చేసి తమ ప్రాంతాలకు పంపిస్తున్నారు.ఇదిలా ఉండగా పలువురు రైతులు నేరుగా రైస్ మిల్లర్లకు వరి ధాన్యాన్ని తీసుకెళ్లి విక్రయిస్తున్నారు.అక్కడ కూడా మంచి గిట్టుబాటు ధర లభిస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు.డిమాండ్ విపరీతంగా పెరగడంతో మార్కెట్లో పోటీ తీవ్రమైంది. కొందరు వ్యాపారులు సరుకును ముందుగానే దక్కించుకునేందుకు రైతన్నలకు అడ్వాన్స్ పేమెంట్లు కూడా ఇస్తుండటం కొనుగోలు ధరలు మరింత పెరగడానికి కారణమైంది.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సవాల్

బహిరంగ మార్కెట్ ధరలు ప్రభుత్వ మద్దతు ధర కంటే గణనీయంగా ఎక్కువగా ఉండటంతో తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కార్యక్రమానికి పెద్ద సవాల్గా మారుతోంది.వరి ధాన్యం ఏ గ్రేడ్ కనీస మద్దతు ధర రూ.2461,బి గ్రేడ్ సాధారణ ధర రూ.2,441ప్రభుత్వం నిర్ణయించింది.దీనితోపాటు ఏడు రకాల సన్న రకాలకు రూ.500 బోనస్ ప్రకటించింది.దీంతో వరి ధాన్యం ధరలు బహిరంగ మార్కెట్లో రికార్డు స్థాయికి చేరాయి.ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు ఇది భారీ ఆర్థిక ఊరటనిస్తోంది.అయితే ప్రైవేట్ వ్యాపారులు క్వింటాలుకు రూ.3,500 లేదా అంతకంటే ఎక్కువ ఇస్తుండటంతో రైతులు ప్రభుత్వ కేంద్రాల కంటే బహిరంగ మార్కెట్లోనే విక్రయించేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.

మార్కెట్ యార్డుకొచ్చిన వరి ధాన్యం వివరాలు

నారాయణపేట మార్కెట్ యార్డులో విక్రయానికి వచ్చిన ఆర్ఎన్ఆర్ వరి ధాన్యం బస్తాల వివరాలు ఇలా ఉన్నాయి.ఈనెల11న 8, 278,ఈనెల 12న 8, 322, ఈనెల13న 9,702,ఈనెల 14న11,479,ఈనెల 16న 14, 273,ఈనెల 17న (మంగళవారం)9,963 బస్తాల ధాన్యం విక్రయానికి వచ్చింది.



బంజారా వాళ్ళ ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్

విశ్వకర్మ జేఏసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొందు కూరి శ్రీనివాస్





అడిగినప్పుడు సన్ సేవాలాల్ మహారాజ్ నేను పెండ్లి చేసుకోను నన్ను అందరూ సోదరా భావంతో పిలుస్తారు అన్న అమ్మ అని పిలుస్తాను సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా వాళ్లు దైవ సంపుతుడని దేవునిలా కొలుస్తారు బంజారా నాయకులు సంఘ నాయకులు సర్పంచులు జిల్లా కార్యవర్గ సభ్యులు బొందుకూరి శ్రీనివాస్ చారి సన్మానించారు కార్యకర్తలు పాల్గొన్నారు



జగిత్యాల, (డీకే చాటింపు)విశ్వకర్మ జేఏసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొందు కూరి శ్రీనివాస్ చారి మాట్లాడుతూ జగిత్యాలలో క్యాంపులో స్థలంలో భూమి పూజ బంజారా సంఘ నాయకులు బుక్క నందు నాయక్ అధ్యక్షుని ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి కట్టడం కోసం భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వకర్మ జేఏసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొందు కూరి శ్రీనివాస్ చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చారి మాట్లాడుతూ అనంతపూర్ జిల్లా లో జన్మించారు పుట్టిన తేదీ 15 ఫిబ్రవరి 1739లో జన్మించారు సంత్ సేవాలాల్ మహారాజు దైవభక్తి కలవాడు బ్రిటిష్ ఆ వారిని ఎదిరించి బంజారా కు ప్రజలను ప్రేమతో చూసుకుంటూ గోవులను పెంచడంలో ప్రజలకు వివరించేవారు ప్రజలు సోదర భావంతో మెలిగే వారు భారత దేశంలో ఎన్నో ప్రాంతాలు తిరుగుతూ ప్రయోగ యాత్రలు తిరిగి దైవభక్తిని కాశీలో దేవత మూర్తిని దర్శించుకొని ప్రత్యక్షమై నీవు పెళ్లి చేసుకోవా

గౌ రక్షప్రతి ఒక్కరి బాధ్యత



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 17 (డీకే చాటింపు):గౌరక్ష ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని హైందవ ధర్మంలో గోవులను దేవతలుగా పూజించే ఆచారం ఉందని దీనికి ప్రతి ఒక్కరు సహకరించి రక్షించాల్సిన అవసరం ఉందని గోకుల్ గో సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కలిసి వినతిపత్రం అందించారు. గోవులకు కార్తీక మాసంలో పిండి దీపాలను ఆహారంగా పెట్టవద్దని, దాన గో గ్రాసం ఆహారంగా ఇవ్వాలని కోరారు. మా సంస్థ ద్వారా గోశాలలకు పశుగ్రాసాన్ని పంపిణీ చేస్తున్నామని ప్రతి ఆదివారం పర్వదినాలలో గో సేవ చేస్తున్నామని ప్రతి ఒక్కరూ పాటించినట్లయితే ఆయురారోగ్యాలు సంపదతో ఉంటారని సూచించారు. గోరక్షకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విన్నవించారు. కలెక్టర్ కాంప్లెక్స్ లో కరపత్రాలను కూడా పంపిణీ చేశారు .కార్యక్రమంలో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల రేయిన్ డ్యాన్స్‌పై రామగుండం సీపి సీరియస్...

బెల్లంపల్లి (డీకే చాటింపు)శాంతి భద్రతలు పరిరక్షించే రక్షక బటులు చిందేశారు. పోలీసు స్టేషన్ లో విధులు నిర్వర్తించాలిసిన పోలీసులు ఓ ఫార్మ్ హౌస్ లో ఓ వ్యక్తి జన్మ దినం సందర్భంగా వినోదం లో మునిగిపోయారు. ఈ ఘటన పై రామగుండం సీపీ అంబర్ కిషోర్ తీవ్రంగా సీరియస్ అయ్యారు.వెంటనే విచారణ చేయాలనీ ఆదేశించారు. బెల్లంపల్లి 1టౌన్ పోలీసులు కొంత మంది తాండూర్ లోని ఓ ఫార్మ్ హౌస్ లో ఉన్నతధికారులు అనుమతి గాని, కనీసం పోలీస్ స్టేషన్ రికార్డుల్లో మూమెంట్ ఎంట్రీ అని లేకుండా పరిధి దాటారు. రేయిన్ డ్యాన్స్ ఘటన మొత్తం వైరల్ అయింది.ఈ మొత్తం ఘటన పై సీపీ సీరియస్ అయ్యారు. పోలీసుల పై ఎటువంటి చర్యలు తీసుకొంటారో చూడాలి మరి.



మేం ఏమి పాపం చేశాం..!?

అర్హతలు ఉన్న పింఛన్లు ఎందుకు మంజూరు కాలేదు

-పింఛన్లు మంజూరు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం... -మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యంతో పింఛన్లు మంజూరు కాలేదు -అర్హత ఉన్న వారికి పింఛన్లు రాకపోతే మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం... -నారాయణపేట మూడో వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య ముదిరాజ్...







నారాయణపేట,(డీకే చాటింపు): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హత కలిగిన లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అర్హత కలిగిన పింఛన్దారులు, ఆ వార్డు కౌన్సిలర్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మేం ఏమి పాపం చేశామని అర్హత కలిగిన వారు ప్రశ్నిస్తున్నారు. తమ పింఛన్లను ఏ కారణం చేత మంజూరు చేయలేదో మున్సిపల్ అధికారులు స్పష్టం చేయాలని పలువురు వార్డు కౌన్సిలర్ ను కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు.తమ వార్డులోని అర్హత కలిగిన వారికి నారాయణపేట మున్సిపల్ అధికారులు ఎందుకు పింఛన్లు మంజూరు చేయలేదని మూడో వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య ముదిరాజ్ ప్రశ్నిస్తున్నారు. మంగళవారం పలువురు తమకు జరిగిన అన్యాయంపై కౌన్సిలర్ ఇంటికి వెళ్లి తమ ఆవేదనను విన్నవించుకున్నారు.అర్హత కలిగిన వితంతువులను పింఛన్ మంజూరు చేయడంలో అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని కౌన్సిలర్ ప్రశ్నించారు.మూడవ వార్డులో వితంతువులు, చేనేత కార్మికులు,ఒంటరి మహిళల అర్హత కలిగిన లబ్ధిదారులు పింఛన్ల కోసం దరఖాస్తులు సమర్పించిన మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో మంజూరు కాలేదని కౌన్సిలర్ ఆరోపించారు.మూడో వార్డుకు చెందిన వెంకటమ్మ గత మూడు సంవత్సరాల క్రితం భర్త మృతి చెందడంతో ఆమెకు పింఛన్ మంజూరుకు దరఖాస్తు చేసుకున్నారు. ఆమెకు పింఛన్ ఇవ్వడంలో మున్సిపల్ అధికారుల పనితీరు పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే లలిత, యాదమ్మల దరఖాస్తులను కూడా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, దివ్యాంగురాలు రక్షిత్ కు సదరశీ సర్టిఫికెట్ ఉన్నా పింఛన్ మంజూరు కాలేదన్నారు.వార్డులో మొత్తం 38 మంది అర్హత కలిగిన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోగా అందులో 24 మందికే పింఛన్లు మంజూరైనట్లు, మిగతా 12 మంది అర్హత కలిగిన లబ్ధిదారులకు పింఛన్లు ఎందుకు మంజూరు కాలేదని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పి...అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ లబ్ధిదారులకు పింఛన్లు ఎందుకు మంజూరు చేయడం లేదన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ప్రతి ఇంటిలో ఇద్దరికీ పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పి ఇప్పుడు ఆ ఇంట్లో భర్త చనిపోయిన కూడా వితంతువుకు పింఛన్ మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం జరిగిందన్నారు.అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య ముదిరాజ్ హెచ్చరించారు. తమకు పింఛన్లు మంజూరు చేయాలని ఆ వార్డుకు చెందిన వెంకటమ్మ,లలిత, యాదమ్మ తదితరులు కౌన్సిలర్ ను కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు.



డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
బుధవారం,నవంబర్,18, 2026

హర్ముజ్‌పై అమెరికా కన్ను

హర్ముజ్ జలసంధి అనేది ఏ ఒక్క దేశానికి చెందిన వ్యక్తిగత ఆస్తి కాదు. ఇది ఇరాన్, ఒమన్ దేశాల మధ్య ఉన్న ఒక అంతర్జాతీయ సముద్ర జలమార్గం. భౌగోళికంగా దీని ఉత్తర తీరంలో ఇరాన్, దక్షిణ తీరంలో ఒమన్ దేశాలు ఉన్నాయి. అయితే ఈ మధ్య కాలంలో హర్ముజ్‌పై అమెరికా పెత్తనం ఎక్కువైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతర్జాతీయ సముద్ర చట్టాల ప్రకారం ఈ జలసంధిపై ఏ ఒక్క దేశానికీ సంపూర్ణ యాజమాన్యం ఉండదు. ఇరాన్, ఒమన్ దేశాల ప్రాదేశిక జలాల గుండా ఇది వెళ్లినప్పటికీ, ప్రపంచ వాణిజ్య నౌకలు ప్రయాణించడానికి ఇది అంతర్జాతీయ మార్గంగా పరిగణించబడుతుంది. పర్షియన్ గల్ఫ్‌నుంచి బయటకు వచ్చేందుకు ఉన్న ఏకైక సముద్ర మార్గం ఇది కావడంతో, దీనిపై నియంత్రణ కోసం తరచూ రాజకీయ, సైనిక ఉద్రిక్తతలు చోటుచేసుకుంటుంటాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఈ జలసంధిని మళ్లీ మూసేశామని ఇరాన్ ప్రకటించగా.. అది తెరిచే ఉందని అమెరికా అంటోంది. హర్ముజ్‌పై నియంత్రణ తమదేనని టెహ్రాన్ ఘంటాపథంగా చెబుతుండగా.. అక్కడ తాము టోల్ వసూలు చేస్తామని అమెరికా బెదిరింపులకు దిగుతోంది. ప్రస్తుతం హర్ముజ్ పూర్తిగా ఏమీ మూతపడలేదు. సీమైన్స్ కారణంగా ప్రధాన మార్గంలో రాకపోకలు ఆగిపోయినా.. ఈ జలసంధిలోని వేరే మార్గంలో రోజూ పదుల సంఖ్యలో నౌకలు ప్రయాణిస్తున్నాయి. అయితే యుద్ధం మొదలవక ముందున్నంత ఎక్కువ స్థాయిలో మాత్రం రవాణా జరగడం లేదని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. హర్ముజ్ నిర్వహణ విషయంలో భవిష్యత్ ప్రణాళికల గురించి ఒమన్‌తోపాటు మరో ఆరు గల్ఫ్ దేశాలతో టెహ్రాన్ ప్రస్తుతం సమాలోచనలు జరుపుతోంది. ఈ జలసంధిలో తామే టోల్ వసూళ్లకు దిగుతామని ట్రంప్ హెచ్చరించినా.. ఆ ప్రక్రియను ఎలా చేపడతారన్న దానిపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. అయితే హర్ముజ్‌లో ఎవరు టోల్ వసూళ్లకు దిగినా.. అంతర్జాతీయ జలాల్లో వాణిజ్యానికి సంబంధించి ఇప్పటివరకూ అనుసరిస్తున్న సూత్రాలను ఉల్లంఘించినట్లవుతుంది. హర్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతలు పెరిగితే ప్రభావం వేల కిలోమీటర్ల దూరంలోని భారత కుటుంబాలపైనా పడొచ్చు. ముడిచమురు ధరలు పెరగడంతో పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజీ, రవాణా ఖర్చులు, నిత్యావసర వస్తువుల ధరలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుంది. 85 శాతానికి పైగా ప్రపంచ సముద్ర మార్గంలో రవాణా అయ్యే చమురులో హర్ముజ్ గుండా వెళ్లేది దాదాపు 20 శాతం ఉంటుందని అంచనా. ఎల్ఎన్‌జి సరఫరాలో కూడా గణనీయమైన భాగం ఇదే మార్గం గుండా వెళ్తుంది. అంటే.. హర్ముజ్‌లో రాకపోకలు ఆగితే ప్రపంచ చమురు మార్కెట్ ఒడిదుడుకులకు లోనవుతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు దిగుమతి దేశాల్లో భారత్ ఒకటి. మనం వినియోగించే ముడి చమురులో 85 శాతానికి పైగా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటాం. సౌదీ అరేబియా, ఇరాక్, యుఎఇ, కువైట్, ఖతర్ దేశాల నుంచి వచ్చే చమురులో పెద్ద భాగం హర్ముజ్ జలసంధి గుండా వస్తుంది. అంటే.. హర్ముజ్‌లో ఉద్రిక్తత ఆయా దేశాల నుంచి వచ్చే చమురు దిగుమతులపై పడుతుంది. హర్ముజ్ మన దేశంలో లేకపోయినా.. దాని ద్వారా వచ్చే చమురు మన దేశ ఆర్థిక వ్యవస్థని శాసిస్తుంది. ఇరాన్, అమెరికా గత కొన్ని రోజులుగా వాదోపవాదాలు చేసుకుంటున్నది హర్ముజ్ కోసమే. 'హర్ముజ్ జలసంధి ఇక మా భూభాగమే' అని ట్రంప్ ప్రకటించడాన్ని బట్టి దీనిపై ఇరాన్ ఆధిపత్యం తగ్గిపోతోందని చెప్పాలి. హర్ముజ్ జలసంధిలో ఇప్పుడు రెండు మార్గాల్లో నౌకల రాకపోకలు సాగుతున్నాయని చెప్పాలి. ఒకటి ఇరాన్ సూచించిన మార్గం కాగా.. రెండోది ఒమన్ ఉత్తర తీరం మీదుగా వెళ్లే షిప్పింగ్ ఛానెల్. ఇది అమెరికా సూచించిన ఐక్యరాజ్యసమితి అధికారిక రవాణా మార్గం. అయితే, హర్ముజ్ తమ నియంత్రణలోనే ఉందని చెబుతోన్న ఇరాన్.. ఒమన్ రూట్‌లో వెళ్తోన్న నౌకలపై పదే పదే దాడులు చేస్తోంది. అయినప్పటికీ.. చాలా నౌకలు ఇదే మార్గాన్ని ఎంచుకుంటున్నాయి. అమెరికా నౌకాదళాలు కల్పిస్తోన్న భద్రతతో ఈ నౌకలు ఒమన్ తీరం నుంచి ప్రయాణిస్తున్నాయి. అంటే ఇరాన్ ప్రమేయం లేకుండానే అవి ముందుకెళుతున్నాయి. కువైట్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ దేశాలు హర్ముజ్ మీదుగా పర్షియన్ గల్ఫ్‌ను దాటడానికి అతిపెద్ద క్రూడాయిల్ ట్యాంకర్లను వాడుతున్నాయి. ఈ జలసంధి నుంచి ప్రయాణిస్తోన్న అన్ని నౌకలపై అమెరికా నిఘా పెట్టింది. తాము సూచించిన మార్గంలో ప్రయాణించే నౌకలకు రక్షణ కల్పిస్తోంది. ఇప్పుడు హర్ముజ్‌పై ఆధిపత్యం తగ్గితే ఇరాన్‌కి పెద్ద దెబ్బగానే అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. హర్ముజ్ గుండా వివిధ రాకపోకల నిర్వహణకు సంబంధించిన ప్రణాళికపై ఒమన్‌తో ఒప్పందం కుదిరిందని టెహ్రాన్ ఇప్పటికే ప్రకటించింది. హర్ముజ్ జలసంధి పొడవు సుమారు 167 కిలోమీటర్లు అంటే 104 మైళ్ళు లేదా 90 నాటికల్ మైళ్ళు ఉంటుంది. అత్యంత ఇరుకైన ప్రాంతంలో దాదాపు 33 నుండి 39 కిలోమీటర్లు వెడల్పు ఉంటుంది.



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలి

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత

-గామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ఈ నెల 19నుండి దరఖాస్తుల స్వీకరణ

- పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 17(డీకే చాటింపు): తెలంగాణాలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అమలు చేయనున్నఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియో గంచేసుకోవాలని కలె క్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ పథకం అమలు కోసం దరఖా స్తుల స్వీకరణ, ప్రజల కు అవగాహన కల్పించ డం తదితర అంశాలపై మంగళవారం సమీకృ త జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారుల తో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం గురించి విస్తృత స్థాయి లో అవగాహన కల్పి స్తూ,అర్హత కలిగిన ప్రతి కుటుంబం వినియో గించుకునేలా సమన్వ యంతో పని చేయాలని అధికారులను ఆదేశిం చారు. ఈ నెల 19వ తేదీ నుంచి గ్రామ పంచాయతీలు, మున్సి పల్ వార్డుల వారీగా దరఖాస్తులను స్వీక రించడం జరుగుతుం దని తెలిపారు. ఈ మేరకు ముందస్తుగానే అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అన్నారు. ఈ పథకం కింద రాష్ట్రం లోని ప్రతి కుటుంబానికి రూ. 5లక్షలజీవితబీమా రక్షణ కల్పించబడు తుందని, కుటుంబంలో జీవనోపాధికి ప్రధానం గా ఆధారపడే వ్యక్తికి బీమా వర్తించేలా నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచిం చారు. కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది ఆదాయం ఆర్జించే వారు ఉన్నట్ల యితే, బీమా వర్తించే వ్యక్తిని ఆ కుటుంబమే ఎంపిక చేసుకునే అవ కాశం కల్పించాలన్నా రు.కులం,మతం, ఆదా య పరిమితులతో సంబంధం లేకుండా కుటుంబాలకు జీవిత బీమా భద్రత కల్పించ డమే లక్ష్యంగా దీనిని అమలులోకి తెస్తోందని తెలిపారు. కుటుంబ పెద్ద లేదా జీవనోపాధికి ఆధారమైన వ్యక్తిని కోల్పోయిన సందర్భం లో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా అండగా నిలవడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరాల వయ స్సు కలిగిన అర్హులైన వారు ఈ పథకం పరిధి లోకి వస్తారని, రేషన్ కార్డు ఉన్న కుటుంబా లతో పాటు,రేషన్ కార్డు లేని కుటుంబాల వివ రాలను కూడా ప్రభుత్వ సర్వే, అందుబాటులో ఉన్న కుటుంబడేటా ఆధారంగా పరిశీలించి దరఖాస్తుల స్వీకరణ, నమోదుప్రక్రియను నిర్వహించాలని అధికా రులకు మార్గనిర్దేశం చేశారు.బీమా ప్రయోజ నం పొందే వ్యక్తి ఒకరిని లేదాఒకరికంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసిన సందర్భం లో, బీమా మొత్తాన్ని తమకునచ్చిన విధంగా పంపిణీ చేసే వివరాల ను సైతం నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందని అన్నారు. దరఖాస్తు చేసుకునే సమయంలో నామినీలతో హాజరు కావాలని,నామినీ మైనర్ అయిన పక్షంలో అపాయింటీ రావాల్సి ఉంటుందనితెలిపారు. దరఖాస్తు నమోదు సమయంలో కుటుంబ సభ్యుల వివరాలు, బీమా పొందే వ్యక్తి వివరాలు, నామినీల వివరాలను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదే శించారు. దరఖాస్తులో నమోదుచేసిన వివ రాలనుకుటుంబ సభ్య లకు పూర్తిగా చదివి వినిపించి, వారు అర్థం చేసుకున్న తరువాతనే వారి సంతకం తీసుకో వాలని సూచించారు. తాము ఏ పథకం కోసం దరఖాస్తు చేస్తున్నారో, ఎవరిని నామినీలుగా ఎంపిక చేసుకున్నారో ప్రతి కుటుంబానికి స్పష్టంగా తెలియజే యాలని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ గురించిప్రజలకు ముందుగానే సమా చారం



తెలియజేయా లని, అవసరమైన సిబ్బంది, కంప్యూటర్లు, ఇంటర్నెట్,ఇతర సాంకే తిక వసతులను అందు బాటులో ఉంచాలని సూచించారు. దరఖా స్తుదారులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు వెంట తేవాలని, రేషన్ కార్డులేని కుటుం బాల విషయంలో కూడా ప్రభుత్వ మార్గ దర్శకాలప్రకారం కుటుంబ వివరాలను పరిశీలించి నమోదు చేయడం జరుగుతుం దనిఅన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకా శాన్ని జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకు నేలా అధికారులు అంకితభావంతో కృషి చేయాలని సూచిం చారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, భుజంగ రావు, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, సీ.పీ.ఓ రతన్,ఇంచార్జి డీ.పీ.ఓ నాగరాజు,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

మంచిర్యాల (డీకే చాటింపు): రోడ్లపై ఆటోలు నడిపే ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హనన్ సూచించారు.మంచిర్యాల పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ హాల్‌లో మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హనన్ అధ్యక్షతన ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ హనన్ మాట్లాడుతూ..., ఆటో డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు.ఆటోలను ఇష్టారాజ్యంగా రోడ్లపై నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని, ట్రాఫిక్ పోలీసులు సూచించిన ప్రదేశాల్లోనే ఆటోలను నిలిపి ఉంచాలని సూచించారు. ప్రతి ఆటో డ్రైవర్ వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలతో పాటు చెల్లుబాటయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ



మంచిర్యాల సూర్యతేజ,మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సత్యనారాయణ, సేఫ్ జర్నీ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ చిల్వేరు శ్రీనివాస్, మంచిర్యాల ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలు, గుడ్ టచ్...

బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన





మంచిర్యాల్ (డీకే చాటింపు): మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మంచిర్యాల షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి సూచించారు.మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో మంచిర్యాల షీ టీమ్ ఆధ్వర్యంలో ఆల్ఫోర్స్ హై స్కూల్, మంచిర్యాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల భద్రత, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ తదితర ముఖ్యమైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఉషారాణి మాట్లాడుతూ.... మహిళలు, బాలికలు ఎదుర్కొనే సమస్యలు, వేధింపుల విషయంలో భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ మధ్య ఉన్న తేడాలను చిన్నారులకు వివరించారు. ఎవరైనా అసౌకర్యంగా ప్రవర్తించినా లేదా ఇబ్బందులకు గురిచేసినా వెంటనే తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు.మహిళలు, చిన్నారుల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అవసరమైన సమయంలో షీ టీమ్‌లను సంప్రదించి పోలీసుల సహాయం పొందాలని ఎస్ఐ ఉషారాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జనగామ/దేవరుప్పుల నవంబర్ 17 డీకే చాటింపు జిల్లా ప్రతినిధి జనగామ జిల్లాదేవరుప్పుల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో దేవరుప్పుల మండలంలోని 31 మంది అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన మొత్తం రూ.31,03,596 విలువైన చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు.మంగళవారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు ఆడపిల్లల వివాహాలు తల్లిదండ్రులకు భారం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని,ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహ్మద్ అశ్వక్ అహ్మద్,ఎంపీడీఓ మేనక పొడల్,దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దావేర అనిల్ కుమార్,జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి,ఉప్పుల సురేష్ బాబు,మండల ఎస్సి, ఎస్టీ, బిసి సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్యా సజ్జన్, కాడబోయిన గణేష్,మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల ప్రకాష్,జిల్లా,మండల నాయకులు రెడ్డి రాజుల రమేష్, మొటికే చంద్ర శేఖర్,బోనగిరి యాకస్వామి,రాజేందర్ నాయక్,చిలుకూరి చంద్రమౌళి,ఓడపెల్లి రవి,విద్యాసాగర్,రాంచంద్రు నాయక్, మహేందర్, శ్రీనివాస్,గంగరాజు,యువజన నాయకులు,మహిళా మండల నాయకురాళ్లు,ప్రజా ప్రతినిధులు,వార్డు సభ్యులు,గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


భూముల లీసర్వేకు సహకరించాలి

అదనపు కలెక్టర్ రాజాగౌడ్



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 17 డీకే చాటింపు: భూములరీసర్వే నిబం ధనల ప్రకారం పకడ్బం దీగా నిర్వహిస్తూ, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అద నపు కలెక్టర్ రాజాగౌడ్ అధికారులను ఆదేశిం చారు.రీసర్వే ప్రక్రియను పురస్కరించుకుని మాక్లూర్ మండలం లక్కాపూర్ లో మంగళ వారం నిర్వహించిన గ్రామ సభలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగారీసర్వే జరిపిస్తోందని అన్నా రు.రీ సర్వేతో భూము ల సరిహద్దు సమస్య లకు పరిష్కారం లభి స్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టు కొని రీసర్వేకు సహక రించాలని కోరారు. అయితే సర్వే చేసే ముందు సంబంధిత రైతులకు తప్పనిసరిగా సమాచారం ఇచ్చి వారి సమక్షంలోనేసర్వే నిర్వ హించాలని అధికారు లను ఆదేశించారు. గ్రామ సభలో నిజామా బాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, తహసీల్దార్ శేఖర్, స్థానిక అధికా రులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా(డీకే చాటింపు): మెరుగైన వైద్యం కోసం అర్హులైన ప్రతిఒక్కరూ ఎల్‌వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కోరారు. చింతల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఈ రోజు గొరస సుబ్రమణ్యం అనే వ్యక్తికి రూ.3 లక్షల విలువైన ఎల్‌వోసీ చెక్కును పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత అందజేశారు. మునిసిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతానికి చెందిన గొరస రామలింగాచారి తండ్రి సుబ్రమణ్యం ఆరోగ్య పరిస్థితి బాగలేదని స్థానిక నేతల ద్వారా తెలుసుకున్న వివేకానంద్ వెంటనే స్పందించి సీఎం సహాయ నిధి నుంచి రామలింగా చారికి ఆర్థిక తోడ్పాటు అందించారు. లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ అందజేసిన కార్యక్రమంలో నేతలు ప్రదీప్, ఫైజల్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గారెడ్డితో ఫోటో కోసం సైకిళ్లపై వచ్చిన చిన్నారులు

(డీకే చాటింపు,సంగారెడ్డి):తమ అభిమాన నాయకుడు జగ్గారెడ్డితో ఒక్క ఫోటో దిగాలన్న చిన్నారుల కోరిక నెరవేరింది. సంగారెడ్డి పట్టణంలోని వీరభద్రనగర్ కాలనీకి చెందిన పది మంది పిల్లలు సైకిళ్లపై ఐబీ గెస్ట్‌హౌస్‌కు వచ్చి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని కలిశారు.తనను కలిసేందుకు ప్రత్యేకంగా వచ్చిన చిన్నారులను చూసిన జగ్గారెడ్డి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. ఏం చదువుతున్నారు? ఏ స్కూల్‌కు వెళ్తున్నారు? ఎక్కడి నుంచి వచ్చారు? అంటూ సరదాగా ప్రశ్నిస్తూ వారితో కొద్దిసేపు గడిపారు.



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం - పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కొత్తగా చేయూత పింఛన్ల మంజూరు

- మంచిర్యాల జిల్లాలో 10 వేల 529 కొత్త పింఛన్లు- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద







మంచిర్యాల్ (డీజే చాటింపు): అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించి, పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌విఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మండల తహసిల్దార్ సతీష్, క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్, అధికారులతో కలిసి క్యాతన్‌పల్లి, మందమర్రి ప్రాంతాలకు చెందిన నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. గతంలో పింఛన్ల కోసం ఏండ్ల తరబడి ఎదురుచూసిన అర్హులకు ప్రస్తుతం కొత్తగా పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4 లక్షల మందికి కొత్తగా పింఛన్ కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు.

మంచిర్యాల జిల్లాలో నవంబర్ నెలకు సంబంధించి మొత్తం 10 వేల 529 కొత్త చేయూత పింఛన్లు మంజూరయ్యాయని, వీటి ద్వారా నెలకు 2 కోట్ల 53 లక్షల 42 వేల 464 లబ్ధిదారులకు పంపిణీ కానున్నాయని తెలిపారు. ఇందులో దివ్యాంగులకు 2 వేల 58, వితంతువులకు 6 వేల 532, చేనేత కార్మికులకు 22, గీత కార్మికులకు 325, ఒంటరి మహిళలకు 1 వేయి 592 పింఛన్లు మంజూరయ్యాయని, క్యాతన్‌పల్లి, మందమర్రి ప్రాంతాలకు చెందిన 1 వేయి 40 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. దివ్యాంగుల పింఛన్ల మంజూరులో ఎదురవుతున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందేలా చర్యలు తీసుకొని అర్హులకు పింఛన్లు మంజూరు చేయించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో గత సంవత్సరం సుమారు 3 వేల 500 ఇళ్లు మంజూరు చేయగా మొత్తం 5 వేల 500 ఇండ్ల మంజూరుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 1 వేయి 800 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దీపావళి సందర్భంగా 2 లక్షల ఇండ్లను మంజూరు చేయడంతో పాటు, రాబోయే 3 సంవత్సరాలలో మరో 2 లక్షల ఇళ్లను మంజూరు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. అర్హులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు వైద్య సహాయం అందించడం జరుగుతుందని,అత్యవసర వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్.ఓ.సి. ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సుమారు 800 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అమృత్ పథకం క్రింద చెన్నూర్ కు 30 కోట్ల రూపాయలు, క్యాతన్‌పల్లికి 40 కోట్ల రూపాయలు, మందమర్రికి 30 కోట్ల రూపాయలు కేటాయించామని తెలిపారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి సుమారు 80 కోట్ల రూపాయలు, ఆర్ & బి రహదారుల అభివృద్ధికి 60 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. మందమర్రి ప్రాంతంలో సింగరేణి ఆధ్వర్యంలో 600 ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని, ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి 60 లక్షల రూపాయలు, పాఠశాల రూఫ్ నిర్మాణానికి డిఎంఎఫ్‌టి నిధుల ద్వారా 30 లక్షల రూపాయలు కేటాయించి పనులు పూర్తి చేయడం జరిగిందని, మందమర్రిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు కేటాయించామని, సోమనపల్లిలో సుమారు 200 కోట్ల రూపాయలతో వసతి సౌకర్యాలతో కూడిన విద్యాసంస్థ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని, విద్యార్థులకు ఉచిత అల్పాహార పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా యోజన ద్వారా 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులకు 5 లక్షల రూపాయల బీమా సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, పట్టణ ప్రాంతాలలో నేరుగా వివరాల నమోదు, గ్రామీణ ప్రాంతాలలో క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా దరఖాస్తుల ప్రక్రియ చేపట్టాలని అధికారులకు సూచించారు. రేషన్ కార్డులు లేని అర్హులైన కుటుంబాలకు కూడా పథకం ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మంజూరైన నూతన చేయూత పింఛన్ల లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల పింఛన్లకు సంబంధించి 40 శాతం, అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నట్లు వైద్యులు ధ్రువీకరించిన వారికి అర్హత ఉంటుందని వివరించారు. ధ్రువీకరణ పత్రాలలో లోపాలు ఉన్నవారు సంబంధిత వైద్య నిపుణుల కమిటీని ఆశ్రయించి అప్పీల్ చేసుకోవాలని సూచించారు. 360 డిగ్రీల డేటా పరిశీలనలో అర్హులుగా గుర్తించినప్పటికీ సాంకేతిక కారణాలతో పింఛన్లు పొందని వారి వివరాలను సరిచేసి, అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు తదితర అన్ని కేటగిరీలలో అర్హులైన వారికి పింఛన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలులో అర్హులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్లను సందర్శించి లబ్ధిదారులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు.

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భోజనశాల నిర్మాణం పనులు పూర్తి అయినందున వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యా బోధన అందించాలని తెలిపారు.జిల్లాలోని జైపూర్ మండలం దుబ్బపల్లి రోడ్డులో గల పి.ఎల్.ఎన్.ఆర్. గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జైపూర్ మండల తహసిల్దార్ వనజా రెడ్డి, జైపూర్ భీమారం మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు శ్రీపతి బాపు, వీణ లతో కలిసి లబ్ధిదారులకు చేయూత పింఛన్ పత్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనతో పాటు 10 వేల మంది ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం జరిగిందని, నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి (స్కిల్ సెంట్స్), అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు, విదేశీ భాషల శిక్షణ ద్వారా ఉపాధి కల్పించినందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం దాదాపు ఇప్పటి వరకు 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను చేపట్టి, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. జైపూర్ పవర్ ప్లాంట్‌లో 1 వేయి 250 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం అందుబాటులోకి వచ్చిన అనంతరం స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని, రామకృష్ణాపూర్ ప్రాంతంలో కొత్త బొగ్గు గనిని ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని, అటవీ అనుమతులు వచ్చిన వెంటనే తదుపరి పనులు ప్రారంభిస్తామని, గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులకు 70 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పుల కారణంగా వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల సాగు చేపట్టాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. చెన్నూర్ లో ఈ నెల 24, 25 తేదీలలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఇందులో సుమారు 20 మంది వైద్యులు సేవలందించనున్నారని, కోటపల్లి, వేమనపల్లి మండలాల ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జైపూర్ మండలం పురోగతి బాగుందని, ఇప్పటికే ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి బిల్లులు పొందాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన నూతన చేయూత పింఛన్లను జైపూర్ మండలంలోని 509 మంది, భీమారం మండలంలోని 231 మంది అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 11 గంటలకు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకాలు అందని వారు తమ సమస్యలను అర్జీ రూపంలో అధికారులకు సమర్పించి రసీదు పొందాలని సూచించారు. అందిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి పరిష్కరించగలిగిన సమస్యలను పరిష్కరిస్తామని, సాధ్యం కాని అంశాలకు గల కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ సంకల్ప అవగా హన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలి : పోలీస్ కమిషనర్ వెల్లడి



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 17 (డీకే చాటింపు): నిజామాబాద్ జిల్లాలో ని పాఠశాలలు , కళాశా లలు , మెడికల్ కళాశా లల్లో విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదా లు , మహిళల భద్రత వంటి సామాజిక సమస్యలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అధికా రులకుసూచించారు.మంగళవారం నిజామా బాద్ పోలీస్ కమిష నరేట్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (చీజ) ఆధ్వర్యంలో నిర్వహించిన మిషన్ సంకల్ప కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల ప్రతినిధులు , సంబంధిత శాఖల అధికారులతో జిల్లా వ్యాప్తంగా చేవట్టాల్సిన అవగాహన కార్యక్రమా లు,భవిష్యత్ కార్యాచ రణపైసమగ్రంగాచర్చించారు.యువత మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవా లని , డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక , మానసిక , సామాజిక దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగా హన కల్పించాలని సూచించారు. ప్రతి విద్యాసంస్థలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థుల్లో బాధ్యతా యుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందిం చాలన్నారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వివిధ రూపాల్లో పెరుగుతున్న నేపథ్యంలో ఆన్‌లైన్ మోసాలు,ఫేక్ లింకు లు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా దుర్వి నియోగంవంటి అంశాల పై విద్యార్థులకు అవగా హన కల్పించాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశా లు, లింకుల పట్ల అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నా యని పోలీస్ కమిష నర్ పేర్కొన్నారు. ఒక సంవత్సర కాలంలో జిల్లావ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 340 మంది ప్రాణాలు కోల్పో గా,కోవిడ్ సమయంలో ఒక సంవత్సరంలో 200 మంది మృతి చెందినట్లు తెలిపారు. జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 60 శాతం ప్రమాదాలు గ్రామీణ ప్రాంతాల్లోనే చోటుచేసు కుంటున్నాయని వెల్ల డించారు. ముఖ్యంగా మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎక్కువగా ప్రమాదాలు జరుగుతు న్నాయని పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించా లని ,అతివేగం, నిర్లక్ష్య పు డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం వంటి నిర్లక్ష్యపు చర్యల కు దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు, యువతతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజల కు కూడా విస్తృతంగా అవగాహన కల్పించా లన్నారు. మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ మహిళలపై జరిగే నేరాల నివారణ, ఈవ్ టీజింగ్, వేధింపులు, బాలికల రక్షణ,షీ టీమ్స్ సేవలపై విద్యా ర్థులకుఅవగాహన కల్పించాలని తెలిపా రు.మహిళలు నిర్భ యంగావిద్యను అభ్య సించేలా, ఉద్యోగాలు చేసుకునేలా సురక్షి తమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించా లన్నారు.మిషన్ సంకల్పంలో భాగంగా జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశా లలు, మెడికల్ కళా శాలల్లో ప్రత్యేక అవగా హన సదస్సులు నిర్వ హించాలని నిర్ణయిం చారు. ప్రతి విద్యాసంస్థ ప్రధాన ద్వారం వద్ద డ్రగ్స్ నియంత్రణ, సైబర్ భద్రత, రోడ్డు భద్రత, మహిళల రక్షణకు సంబంధించిన అవగాహన పోస్టర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక నిఘా మైనర్ల వాహన డ్రైవిం గ్‌ను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొం దించాలని పోలీస్ కమిషనర్ సూచిం చారు. ప్రతి వారం ఒక రోజుప్రత్యేకంగా మైనర్ డ్రైవింగ్‌పై తనిఖీలు నిర్వహించి, నిబంధ నలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ మైనర్ పిల్లలకు వాహనాలుఇవ్వకుండా బాధ్యతగా వ్యవహరిం చాలన్నారు.యువతలో సామాజిక బాధ్యత ను పెంపొందించడం, విద్యార్థులను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత కల్పిం చడం, రోడ్డు ప్రమాదా లనుతగ్గించడం, మహి ళలకు సురక్షితమైన వాతావరణం కల్పించ డం మిషన్ సంకల్ప ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.విద్యార్థుల,యువత, విద్యాసంస్థ ల యాజమాన్యాలు , వివిధ శాఖల అధికారు లు మరియు ప్రజల భాగస్వామ్యంతో సమాజంలో భద్రతపై అవగాహన పెంపొం దించి,నేరాల నియంత్ర ణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.ఈ కార్యక్ర మంలో అదనపు డీసీపీ (అడ్మిన్)ఎన్. శుభం ప్రకాష్ , తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ యాదగిరి , గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ పి. రామ్మోహన్ రెడ్డి , ఎన్ఎస్సీ జనరల్ సెక్రటరీ డాక్టర్ కవితా రెడ్డి,నిజామాబాద్ , ట్రాఫిక్ ఏసీపీలు ప్రకాష్ ,ఏసీపీ మస్తాన్ అలీ, ఎన్ఎస్సీ జాయింట్ సెక్రటరీలు సీహెచ్. రజనీకాంత్ , కె. సిరీష్ ,వి. దుశాంత్ , ఉష , శ్రీనివాస్ రెడ్డి , జిల్లా విద్యాశాఖ అధికారి తరఫున శ్రీనివాసరావు , జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి శ్రీ దుకారాం , వివిధ కళాశాలల ప్రిన్సి పాల్ లు ఇతర సంబం ధిత ప్రతినిధులు పాల్గొన్నారు.



టి.జి.ఎస్.పి బ్యాచ్ కానిస్టేబుల్స్ 10 మంది ఆర్మ్డురిజర్వ్(ఎ.ఆర్) విభాగానికి కన్వర్షన్

పోలీస్ కమిషనర్ అభినందన



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 17 (డీకే చాటింపు): డిచ్పల్లి తెలంగాణ స్పెషల్ పోలీస్ (టి.జి.ఎస్.పి) 2013 బ్యాచ్ కానిస్టేబుల్స్ 10 మంది నిజామాబాద్ జిల్లా లో ఆర్మ్డు రిజర్వ్ (ఎ.ఆర్) విభాగానికి కన్వర్షన్ పొందినవారిని పోలీసు కమిషనర్ అభినం దించారు.తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశా ను సారము నిజామా బాద్ పోలీస్ కమిషన రేట్ పరిధిలోని 10 మంది (టీ.జి.ఎస్.పి) 2013 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ లకు (ఏ.ఆర్) ఆర్మ్డు రిజర్వు లో కన్వర్షన్ పొంది నేడు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.గత కొంత కా లంగా కన్వర్షన్ గురిం చి ఎదురు చూస్తున్న టువంటి (టీ.జి.ఎస్ సి)2013 బ్యాచ్ కానిస్టేబుల్ లు (ఏ.ఆర్) ఆర్మ్డు రిజర్వు లో కన్వర్షన్ పొందడంతో సిబ్బంది ఆనందంవ్యక్తం చేశార ని ఈ సందర్భంగా కన్వర్షన్ పొంది నటువంటి కానిస్టే బుల్ లకు పోలీస్ కమిషనర్ శుభాకాం క్షలు తెలియజేశారు.

టి.జి.ఎస్.పి, నుండి ఎ.ఆర్ కు కన్వర్షన్ పొంది నటువంటి వారి వివరాలు

1) ఎం.వెంకటేష్ ,పి.సి: 1529
2) ఆర్.అమర్ సింగ్, పి.సి : 364
3) ఎం.రామచంద్ర, పి.సి :1528
4) సి హెచ్. మహేందర్, పి.సి: 1530
5) కే.రవి, పి.సి:332
6) జి.శ్రీను, పి.సి:443
7) రాజేష్ , పి.సి:540
8) గణపతి, పి.సీ:659
9) శ్రీను, పి.సి:611
10) అర్జున్, పి.సి: 875

కన్వర్షన్ అయినా పోలీస్ సిబ్బంది నీ యూనియన్ నాయకులు కూడా శు భాకాంక్షలు తెలిపారు.

రిజిస్ట్రేషన్లపై సర్కార్ ఉక్కుపాదం



హైదరాబాద్, : మరోసారి ల్యాండ్ పాలిటిక్స్ తెరపైకి వచ్చాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కేటాయింపులు, రిజిస్ట్రేషన్లపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్వర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్నిహితులకు భూబదలాయింపులపై సమగ్ర విచారణ జరిపేందుకు ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పలు భూముల అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిపుణుల బృందాన్ని రంగంలోకి దించింది. సాంకేతిక, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ ఎ. శ్రీదేవసేన చైర్‌పర్సన్ గా ఓ కమిటీని ఏర్పాటు చేసింది. స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు దీనికి కన్వీనర్ గా వ్యవహరించనున్నారు. జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో పాటు, ఏయే జిల్లాల పరిధిలోని భూములపై విచారణ జరుగుతుందో ఆయా జిల్లాల కలెక్టర్లు సభ్యులుగా ఉంటారు.తెలంగాణ అసెంబ్లీలో 22ఏ దుర్వినియోగం, నిషేధిత భూముల పరిధిపై జరిగిన వాడీవేడి చర్చ ఈ హైలెవల్ కమిటీ ఏర్పాటుకు ప్రధాన కారణమైంది. గత కేసీఆర్ ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ భూములు, సీలింగ్ మిగులు భూములు, అసైన్డ్ భూములు, జాగీర్, భూదాన్, ఇనామ్, అటవీ భూములతో పాటు చెరువులు, కుంటల పరివాహక ప్రాంతాల భూములను 22ఏ జాబితా నుంచి నిబంధనలకు విరుద్ధంగా తొలగించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. మార్పిడి చేసి ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారన్న ఈ అంశంపై అసెంబ్లీలో పెద్ద ఎత్తున గందరగోళం చెలరేగడంతో, పరిపాలనాపరమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ విచారణ కమిటీకి రేవంత్ సర్కార్ విస్తృతమైన అధికారాలను కల్పించింది.

సౌదీ అరామ్‌కో ముడిచమురు సరఫరా నిలిపివేత...



సౌదీ అరేబియాకు చెందిన చమురు దిగ్గజం సౌదీ అరామ్‌కో భారతీయ రిఫైనరీలకు ముడిచమురు సరఫరాను నిలిపివేసింది. సౌదీలోని కీలక ఈస్ట్ వెస్ట్ పైప్‌లైన్‌పై డ్రోన్ దాడి జరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీంతో ఇప్పటికే పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, చమురు సరఫరా అంతరాల భయాలతో ఆందోళనలో ఉన్న భారతీయ రిఫైనరీలపై మరింత ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అరేబియా ద్వీపకల్పం గుండా సుమారు 1,200 కిలోమీటర్లు విస్తరించిన ఈస్ట్-వెస్ట్ పైప్‌లైన్‌ను ఇరాక్ నుంచి ఇరాన్ మద్దతు పొందుతున్న మిలీషియాలు డ్రోన్లతో లక్ష్యంగా చేసుకున్నట్లు సమాచారం. దీంతో గురువారం అధికారులు పైప్‌లైన్‌ను అత్యవసరంగా మూసివేశారు. రోజుకు 70 లక్షల బ్యారెళ్ల సామర్థ్యం ఉన్న ఈ పైప్‌లైన్‌ను హర్మూజ్ జలసంధి వద్ద నౌకా రాకపోకలకు అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో సౌదీ అరేబియా ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో వినియోగిస్తోంది. యెమెన్ కేంద్రంగా పనిచేస్తున్న హౌతీ తిరుగుబాటుదారులు పశ్చిమ రెడ్ సీ తీర ప్రాంతంలోని ఇంధన, పౌర మౌలిక సదుపాయాలపై దాడులకు పాల్పడుతున్నారు. రెడ్ సీలో సౌదీ నౌకలను లక్ష్యంగా చేసుకుంటామని హౌతీలు హెచ్చరించడంతో ఈ నెల ప్రారంభంలో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లను దాటాయి.

క్రూడాయిల్ సంక్షోభంలో పాక్ .. రాత్రి 9 గంటల తర్వాత షాపులు క్లోజ్..



అమెరికా, ఇరాన్ యుద్ధంతో ప్రపంచ దేశాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. క్రూడ్ ఆయిల్ ధరలు రికార్డు స్థాయిలో పెరగడంతో పలు దేశాలు తలలు పట్టుకుంటున్నాయి. దాయాది దేశం పాక్ లో ఆర్థిక సంక్షోభం నెలకొంది. ఇంధన ధరలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పాకిస్థాన్ ప్రభుత్వం మరోసారి కఠినమైన పొదుపు చర్యలను చేపట్టింది. పెరుగుతున్న క్రూడ్ ధరలు, సరఫరా సమస్యల కారణంగా తీవ్ర ఒత్తిడిలో ఉన్న విద్యుత్, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ మేరకు పాకిస్థాన్ క్యాబినెట్ డివిజన్ సెప్టెంబర్ 17న అధికారికంగా కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది.

పాకిస్థాన్ వ్యాప్తంగా మార్కెట్లు, షాపింగ్ మాల్స్ రాత్రి 9 గంటలకే మూసివేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అలాగే వెడ్డింగ్ హాల్స్, ఇతర ఈవెంట్ వేదికలు రాత్రి 10 గంటల కల్లా బంద్ చేయాలి స్పష్టం చేసింది.

ఇక రెస్టారెంట్లు, కేఫ్‌లు, ఫుడ్ అవుట్‌లెట్‌లు రాత్రి 11 గంటల వరకు మాత్రమే తెరిచి ఉండాలని మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. అయితే పార్శిల్, హోమ్ డెలివరీ సేవలకు మాత్రం మినహాయింపు ఇచ్చినట్లు పాక్ అధికారులు తెలిపారు. పెళ్లిళ్లలో విందుకు కేవలం ఒక వంటకం మాత్రమే వడ్డించేలా పాక్ పరిమితి విధించింది. ప్రజలపైనే కాకుండా ప్రభుత్వ వ్యవస్థపైనా ఈ ఆంక్షల ప్రభావం తీవ్రంగా ఉండనుంది.

ప్రభుత్వ శాఖల అధికారిక వాహనాల ఇంధన కోటాను 3 నెలల పాటు ఏకంగా 50 శాతం మేర తగ్గించినట్లు పేర్కొన్నారు. ఫెడరల్ డిపార్ట్‌మెంట్లు కొత్త వెహికల్స్ కొనకుండా నిషేధం విధించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పరికరాలు మినహా మిగిలిన డ్యూరబుల్ గూడ్స్ కొనుగోళ్లను బంద్ చేశారు.

అమెరికాను దెబ్బ కొట్టేలా చైనా దిమ్మతిరిగే వ్యూహం...



గడిచిన దశాబ్ద కాలంలో (2016 – 2026) ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రధాన దేశాల కేంద్ర బ్యాంకులు తమ అధికారిక మారక నిల్వల నిర్వహణలో విప్లవాత్మకమైన, పరస్పర భిన్నమైన వ్యూహాలను అమలు చేశాయి. అమెరికా డాలర్ ఆధారిత యూఎస్ ట్రెజరీ బాండ్లు, పసిడి నిల్వల కేటాయింపుల్లో చోటుచేసుకున్న ఈ బలమైన మార్పులు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ యొక్క భవిష్యత్తు దిశానిర్దేశాన్ని స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా చైనా, భారత్, జపాన్, స్విట్జర్లాండ్, యునైటెడ్ కింగ్‌డమ్ దేశాలు తమ నిల్వల సమతుల్యతను కాపాడుకోవడంలో పూర్తిగా వేర్వేరు మార్గాలను ఎంచుకున్నాయి.ల అంతర్జాతీయ మార్కెట్లో చైనా అనుసరించిన వైఖరి అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. యూఎస్ ట్రెజరీ సెక్యూరిటీలపై ఆధారపడటాన్ని తగ్గించుకునే వ్యూహాత్మక ఆలోచనలో భాగంగా.. చైనా జూన్ 2016 నుండి జూన్ 2026 మధ్య కాలంలో తన ట్రెజరీ హోల్డింగ్స్‌ను 1.19 ట్రిలియన్ డాలర్ల నుండి ఏకంగా 47 శాతం తగ్గించి 633.4 బిలియన్ డాలర్లకు పరిమితం చేసింది. అదే సమయంలో.. తన భద్రతా నిల్వలను పటిష్టం చేసేందుకు బంగారు నిల్వలను 1,842.56 టన్నుల నుండి 27 శాతం పెంచి 2,346.43 టన్నులకు చేర్చింది. డాలర్ ఆధిపత్యం నుండి బయటపడి తమ ఆర్థిక వ్యవస్థను రక్షించుకోవడమే లక్ష్యంగా చైనా ఈ "డి-డాలరైజేషన్" వ్యూహాన్ని నిలకడగా అమలు చేస్తోందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

పెట్రోల్ పంపుల్లో రూ.2,000 దాటితే యుపిఐ బంద్.. క్యాష్ మాత్రమే



ఇంధన కొనుగోళ్లపై కొత్తగా ప్రతిపాదించిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ భారాన్ని ఉపసంహరించుకోవాలని, లేదా పెట్రోల్ పంపులకు మినహాయింపు ఇవ్వాలని పెట్రోల్ డీలర్లు కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ తమకు మినహాయింపు ఇవ్వకపోతే, రూ.2,000 కంటే ఎక్కువ మొత్తంలో జరిగే యూపీఐ (ఙఖఎ) డిజిటల్ చెల్లింపులను నిలిపివేసి, కేవలం నగదు లావాదేవీలను మాత్రమే అనుమతిస్తామని వివిధ రాష్ట్రాల పెట్రోలియం డీలర్లు స్పష్టం చేశారు.

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సవరించిన యూపీఐ ఫ్రేమ్ వర్క్ ప్రకారం.. అక్టోబర్ 15 నుంచి పెట్రోల్ పంపుల్లో రూ. 2,000 కంటే ఎక్కువ విలువైన ఇంధనాన్ని కొనుగోలు చేసి యూపీఐ ద్వారా చెల్లిస్తే రూ. 5 ఫ్లాట్ ఓఆఖీ రుసుము వర్తిస్తుంది. అయితే రూ. 2,000 కంటే తక్కువ లావాదేవీలపై ఎలాంటి ఛార్జీ ఉండదు. ఈ కొత్త నిబంధనపై ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా పెట్రోలియం ట్రేడర్స్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఢిల్లీ-ఎన్సీఆర్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ముంబై, కర్ణాటక, రాజస్థాన్, జమ్ముకశ్మీర్ సహా పలు రాష్ట్రాలకు చెందిన డీలర్లు దీనిని వ్యతిరేకిస్తున్నారు.

పెట్రోల్ పంప్ నిర్వాహకులకు లీటరుకు రూ. 2.40 నుంచి రూ. 3.40 వరకు మాత్రమే కమిషన్ లభిస్తుందని, ఇంధన ధరల నిర్ణయం తమ చేతుల్లో ఉండదని వారు స్పష్టం చేశారు. ఇలాంటి సమయంలో ప్రతి లావాదేవీపై రూ. 5 చొప్పున పడితే తమ మార్జిన్‌పై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు, కమర్షియల్ వాహనాల యజమానులు ఎక్కువగా రూ. 2,000 కంటే ఎక్కువ మొత్తానికే ఇంధనం కొనుగోలు చేస్తుంటారు. అక్టోబర్ 15 నాటికి తమ డిమాండ్ నెరవేరకపోతే యూపీఐ సేవలు నిలిపివేస్తామని ముంబై సహా పలు ప్రాంతాల డీలర్లు పేర్కొనడంతో, వాహనదారులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే, ఈ యుపిఐ రుసుము వ్యాపారులకు (మర్చంట్స్) వర్తించేది మాత్రమేనని, దీని భారాన్ని వినియోగదారులపై వేయకూడదని ప్రభుత్వం తేలిపింది. ఈ ఛార్జీలను కస్టమర్లపై వేయకుండా చూసేందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను సిద్ధం చేస్తోంది.

హైదరాబాద్‌లో 'న్యూ ఐడెంటిటీ' ఫ్లాగ్‌షిప్ స్టోర్ ప్రారంభం



ప్రముఖ దుస్తుల బ్రాండ్ మ్యాక్స్ ఫ్యాషన్ తన భారత ప్రస్థానంలో 20 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న వేళ, దేశంలోనే మొట్టమొదటి 'న్యూ ఐడెంటిటీ' ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను హైదరాబాద్‌లో వైభవంగా ప్రారంభించింది. కూకట్‌పల్లిలోని నెక్సస్ మాల్‌లో 13,000 చదరపు అడుగుల భారీ విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ 39వ స్టోర్‌ను సినీ నటి మృణాల్ ఠాకూర్, మ్యాక్స్ ఫ్యాషన్ సీఈఓ సుమిత్ చంద్నాతో కలసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి కల్కి కోచ్లిన్ క్యూరేట్ చేసిన 'మ్యాక్స్ ప్రాజెక్ట్ న్యూ' ఫెస్టివ్ కలెక్షన్‌ను ఆవిష్కరించారు.

రాజస్థానీ సంగనేర్ బ్లాక్ ప్రింటింగ్ ప్రేరణతో, చెన్నైకి చెందిన దివ్యాంగ కళాకారుల కళాకృతులతో రూపొందించిన ఈ పండుగ కలెక్షన్ ప్రతి ఒక్కరినీ విశేషంగా ఆకట్టుకుంది. కస్టమర్లు కేవలం షాపింగ్ చేయడమే కాకుండా ఒక కొత్త ఫ్యాషన్ అనుభూతిని పొందేలా ఈ స్టోర్‌ను అత్యంత ఆధునిక లేఅవుట్‌తో తీర్చిదిద్దారు. విశాలమైన నడక దారులు, సులభంగా కలెక్షన్లను అన్వేషించే వీలు మరియు పురుషులు, మహిళలు, పిల్లల కోసం దుస్తులు, పాదరక్షలు,

యాక్సెసరీస్ 'ఫ్యాషన్ ఫర్ ఆల్' కాన్సెప్ట్‌తో ఒకే చోట లభించేలా ఏర్పాటు చేశారు. ఇది కేవలం ఒక సాధారణ దుకాణంలా కాకుండా ఒక ప్రత్యేకమైన షాపింగ్ గమ్యస్థానంగా ఉందని మృణాల్ ఠాకూర్ ప్రశంసించారు.

ఫ్యాషన్ ప్రియుల మారుతున్న అభిరుచులకు అనుగుణంగా దేశవ్యాప్తంగా చేపడుతున్న 'న్యూ ఐడెంటిటీ' విస్తరణలో భాగమే ఈ హైటెక్ స్టోర్ అని కంపెనీ యాజమాన్యం వెల్లడించింది.

తొలి డెంగ్యూ టీకా వచ్చేస్తోంది..!

ఇందుకోసం జపాన్‌కు చెందిన టకెడా ఫార్మాస్యూటికల్ కంపెనీ? డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్‌తో శుక్రవారం ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. ఇరు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా దేశంలోని ప్రైవేట్ మార్కెట్‌లో ఈ టీకాను డాక్టర్ రెడ్డీస్ దేశీయంగా పంపిణీ చేయనుంది. స్థానిక అధికారిక ప్రక్రియలు పూర్తైన తర్వాత 2027 ప్రథమార్ధంలో టీకా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని ఇరు సంస్థలు ఒక ప్రకటనలో వెల్లడించాయి. క్యూడెంగ్యూ టీకాకు కేంద్ర ఔషధ ప్రమాణ నియంత్రణ సంస్థ(సీడీఎన్‌సీఓ) ఇప్పటికే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా రెడ్డీస్ గ్లోబల్ జనరిక్ సీఈవో ఎంవీ రమణ మాట్లాడుతూ.. దేశంలో రెండో అతిపెద్ద వ్యాక్సిన్, తొలి ఆమోదిత డెంగ్యూ వ్యాక్సిన్‌ను ప్రవేశపెట్టడం దేశీయ ఆరోగ్య సంరక్షణ రంగానికి ఒక కీలక పరిణామమన్నారు.

టకెడా ఫార్మాతో కుదుర్చుకున్న ఒప్పందంతో అర్హులైన వ్యక్తులకు క్యూడెంగ్యూను అందుబాటులోకి తీసుకురావడానికి, దేశంలో డెంగ్యూ భారాన్ని తగ్గించే ప్రయత్నాలకు తోడ్పాటునందించడానికి వీలు పడనున్నదన్నారు. టకెడా ఇంటర్నేషన్ బిజినెస్ హెడ్ మహేందర్ నాయక్ మాట్లాడుతూ..రెడ్డీతో

కుదుర్చుకున్న ఒప్పందంతో భారత్‌లో తమ తొలి డెంగ్యూ వ్యాక్సిన్‌ను విడుదల చేయడానికి లైన్‌క్లియర్ అయిందని, ఇప్పటికే 43 దేశాల్లో 32 మిలియన్ల డోస్‌లను డిస్ట్రిబ్యూట్ చేసినట్టు చెప్పారు. ప్రస్తుతం ప్రైవేట్ మార్కెట్‌లో చిన్నారులు, పెద్దలకు టీకాను అందించేందుకు ఏర్పాట్ల చేస్తున్నారు.



నెస్లే ఇండియాపై ఎఫ్ఎస్ఎస్ఎఐ మూడు కేసులు...

ఫుడ్ సేఫ్టీ నిబంధనలను ఉల్లంఘించారన్న ఆరోపణల నేపథ్యంలో నెస్లే ఇండియాపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మూడు కేసులు నమోదు చేసింది. ఇన్ఫాంట్ న్యూట్రిషన్ ఉత్పత్తులకు సంబంధించిన ఆన్‌లైన్ ప్రకటనలు, విక్రయాలను ప్రోత్సహించే ప్రచారంపై ఈ చర్యలు తీసుకున్నట్లు ఈఐంఎ వెల్లడించింది. ఇన్ఫాంట్ ఫార్ములాకు సంబంధించిన ఫాలో-అప్ నమూనాలను కూడా అధికారులు పరీక్షించినట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో బయోటిన్ మోతాదు నిర్దేశిత స్థాయికి తక్కువగా ఉన్నట్లు గుర్తించినట్లు ఈఐంఎ పేర్కొంది. శిశువుల పోషకాహారానికి సంబంధించిన ఉత్పత్తుల్లో పదార్థాల నాణ్యత, నిర్దేశిత ప్రమాణాలు పాటించడం అత్యంత ముఖ్యమని అధికారులు స్పష్టం చేశారు. పసిపిల్లల కోసం తయారు చేసే ఆహార ఉత్పత్తుల విషయంలో భద్రతా ప్రమాణాలను పాటించాల్సిన బాధ్యత తయారీ సంస్థలపై ఉంటుంది. ముఖ్యంగా ఇలాంటి ఉత్పత్తుల ప్రకటనలు, ప్రచారం, లేబులింగ్, విక్రయ విధానాలపై ప్రత్యేక నిబంధనలు అమల్లో ఉన్నాయి. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈఐంఎ స్పష్టం చేసింది. ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు సంబంధించిన ఉల్లంఘనలపై నెస్లే ఇండియాపై మొత్తం మూడు కేసులు నమోదు చేసినట్లు ఈఐంఎ తెలిపింది. శిశువుల పోషకాహార విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, ఉత్పత్తుల భద్రతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తారని పేర్కొంది. ఇన్ఫాంట్ ఫార్ములాకు సంబంధించిన ఫాలో-అప్ నమూనాలను కూడా అధికారులు పరీక్షించినట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో బయోటిన్ మోతాదు నిర్దేశిత స్థాయికి తక్కువగా ఉన్నట్లు గుర్తించినట్లు ఈఐంఎ పేర్కొంది. ఈ కేసులకు సంబంధించి నెస్లే ఇండియా నుంచి వచ్చే వివరణ, తదుపరి చట్టపరమైన ప్రక్రియపై కూడా దృష్టి నెలకొంది.



జూబ్లీహిల్స్, తార్నక.. మితిమీరుతున్న సౌండ్ పొల్యూషన్



హైదరాబాద్, : హైదరాబాద్ నగరంలో శబ్ద కాలుష్యం రోజురోజుకూ పెరుగుతోంది. నివాస ప్రాంతాలు, వాణిజ్య కేంద్రాలు, చివరకు నిశ్శబ్ద ప్రాంతాలుగా ప్రకటించిన జోన్లలోనూ అనుమతించిన పరిమితులకు మించి శబ్దాలు నమోదవుతున్నాయి. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి 2026 జనవరి నుంచి సేకరించిన గణాంకాలు ఈ పరిస్థితిని వెల్లడిస్తున్నాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో పగలు, రాత్రి వేళల్లోనూ శబ్ద స్థాయిలు నిర్దేశిత ప్రమాణాలను దాటుతున్నాయి. ముఖ్యంగా జూబ్లీహిల్స్, తార్నాకలోని నివాస ప్రాంతాల్లో పర్యవేక్షణ జరిగిన కాలమంతా అనుమతించిన స్థాయికి మించి శబ్ద కాలుష్యం నమోదైంది. వాణిజ్య ప్రాంతమైన జేఎన్‌టీయూలోనూ ఇదే పరిస్థితి కొనసాగగా.. అబిడ్స్‌లో పలు నెలలపాటు రాత్రి వేళల్లో పరిమితులు ఉల్లంఘించినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.నగరంలో శబ్ద కాలుష్యానికి వాహనాల రాకపోకలు, అనవసర హారన్ల మోత ప్రధాన కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. అధిక శబ్దంతో మోగించే డీజేలు, నిర్మాణ పనులు, ఫంక్షన్ హాళ్లలో జరిగే కార్యక్రమాలు కూడా సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే కూడళ్ల వద్ద పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. రోడ్డు భద్రత కార్యకర్త అరుణ్ బతులా తెలిపిన వివరాల ప్రకారం.. వినాయక చవితికి ముందు ఆయన ట్రాఫిక్ పోలీసులతో కలిసి సచివాలయం సమీపంలోని తెలంగాణ తల్లి కూడలిలో గంటపాటు శబ్ద స్థాయిలను పరిశీలించారు. ఆ సమయంలో 82 నుంచి 110 డెసిబెల్స్ వరకు శబ్దం నమోదైంది. నిరంతరం వినిపించే హారన్లను ఎలా భరిస్తున్నారని అక్కడి సిబ్బందిని అడిగితే, ఆ శబ్దాలకు అలవాటు పడిపోయామని కొందరు చెప్పినట్లు ఆయన వివరించారు. మరికొందరు నిద్రలోనూ హారన్ల శబ్దాలు వినిపిస్తున్నాయని చెప్పడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది.అనవసరంగా హారన్లు మోగించకుండా వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్ తెలిపారు. హెచ్‌సీఎస్‌సీ వాలంటీర్ల సహకారంతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అదనపు మల్టీ హారన్లు అమర్చిన వాహనాలపై క్రమం తప్పకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు, హారన్లే శబ్ద కాలుష్యానికి ప్రధాన కారణమని, శివారు ప్రాంతాల్లో నిర్మాణ పనుల వల్ల శబ్దం ఎక్కువగా ఉంటోందని వివరించారు.నిశ్శబ్ద ప్రాంతాలుగా ప్రకటించిన చోట్ల కూడా పరిస్థితి మెరుగ్గా లేదు. జూ పార్కులో పగటి వేళల్లో అనుమతించిన శబ్ద పరిమితి 50 డెసిబెల్స్ కాగా.. జనవరిలో 56.6 డెసిబెల్స్‌గా నమోదైన స్థాయి జులై నాటికి 61.5 డెసిబెల్స్‌కు చేరింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిసరాల్లోనూ శబ్ద స్థాయిలు సుమారు 70 డెసిబెల్స్‌గా ఉండగా.. జులైలో 71.3 డెసిబెల్స్‌కు చేరాయి. రోడ్డు రవాణా వల్లే మొత్తం శబ్ద కాలుష్యంలో సుమారు 60 నుంచి 70 శాతం వాటా ఉంటుందని రోడ్డు భద్రత నిపుణుడు లోకేంద్ర సింగ్ తెలిపారు. గతంలో అనుమతించిన స్థాయికి మించి శబ్దం చేసే వాహనాలను గుర్తించేందుకు ట్రాఫిక్ పోలీసులు అకౌస్టిక్ కెమెరాల ప్రయోగం చేపట్టారని, వాటి ద్వారా శబ్ద తీవ్రతను కొలిచి నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలకు ఈ-చలానాలు జారీ చేసే అవకాశం ఉండేదని వివరించారు. అయితే ఆ ప్రయత్నం ముందుకు సాగలేదన్నారు. శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు అవగాహన కార్యక్రమాలతోపాటు ఆధునిక పర్యవేక్షణ వ్యవస్థలు, నిరంతర తనిఖీలు, ఉల్లంఘనలపై కఠిన చర్యలు అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

చైనా, రష్యాపై గూఢచర్యం చేస్తున్నాం వారికంటే మేమే బెటర్ : ట్రంప్



అమెరికా కూడా ఆ దేశాలపై గూఢచర్యం చేస్తున్నట్లు వెల్లడి ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీశామని వెల్లడి ఇరాన్‌తో చర్చలకు ఎవరూ ముందుకు రావడం లేదని వ్యాఖ్య యుద్ధం ముగిశాక చమురు ధరలు భారీగా తగ్గుతాయని అంచనా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యంతర ఎన్నికల ప్రచారాన్ని ముగిస్తూ చైనా, రష్యాపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశాలు అమెరికాపై నిఘా పెట్టినట్లే తాము కూడా వాటిపై నిఘా పెడుతున్నామని చెప్పారు. పైగా, వాటి కంటే మెరుగ్గా గూఢచర్యం చేయగలమని వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో యుద్ధాన్ని సమర్థించుకున్నారు. ద్రవ్యోల్బణం తగ్గుతోందని, చమురు ధరలు కూడా దిగివస్తున్నాయని పేర్కొన్నారు. అమెరికాపై చైనా, రష్యా గూఢచర్యం చేస్తున్నాయన్న ఆందోళనలను ట్రంప్ తోసిపుచ్చారు. అయోవాలోని డుబుక్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడారు. చైనా, రష్యా అమెరికాపై నిఘా పెడుతున్నాయని తనకు తెలుసని చెప్పారు. తాము కూడా ఆ దేశాలపై నిఘా ఉంచుతున్నామని, ఈ విషయంలో తమదే పైచేయి అని వ్యాఖ్యానించారు. ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీశామని ట్రంప్ పేర్కొన్నారు. ఆ దేశానికి రాడార్లు, వైమానిక రక్షణ ఆయుధాలు లేవని అన్నారు. నాయకులు కూడా లేకుండా చేశామని వ్యాఖ్యానించారు. చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని, అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు కూడా ఎవరూ సిద్ధంగా లేరని చెప్పారు. యుద్ధాన్ని తాము ప్రారంభించలేదని, ముగింపు దశకు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. కాన్సస్‌లోని సలీనాలో జరిగిన మరో సభలో ట్రంప్ ఆర్థిక అంశాలపై మాట్లాడారు. గత మూడు నెలల్లో ద్రవ్యోల్బణం 1.7 శాతానికి తగ్గిందని తెలిపారు. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ నుంచి అధిక ధరల సమస్యను వారసత్వంగా పొందానని, తాను దానికి కారణం కాదని అన్నారు. ఇరాన్ అణ్వాయుధాన్ని సంపాదించకుండా అడ్డుకున్నామని పేర్కొన్నారు. బరాక్ ఒబామా, బైడెన్ హయాంలతో పోలిస్తే ప్రస్తుతం చమురు ధరలు తక్కువగా ఉన్నాయని చెప్పారు. యుద్ధం ముగిసిన తర్వాత ధరలు భారీగా పడిపోతాయని అంచనా వేశారు. దేశ భద్రత, ప్రపంచ శాంతి కోసం ఇంధన ధరలు పెరగడం చిన్న మూల్యమేనని వ్యాఖ్యానించారు. అమెరికాలో మంగళవారం మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. ప్రతినిధుల సభ, సెనెట్‌లపై ఆధిపత్యం కోసం ప్రధాన పార్టీల మధ్య పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో ట్రంప్ డుబుక్‌లో రెండు గంటలకు పైగా ప్రసంగించారు. అనంతరం సలీనాకు వెళ్లి చివరి ప్రచార సభలో పాల్గొన్నారు.

ఎన్ పోర్స మెంట్ దాడుల్లో హోటల్స్.....



హైదరాబాద్, : భాగ్యనగరంలో బిర్యానీ, చాయ్, రుచికరమైన వంటకాల కోసం నిత్యం వేలాది మంది క్యూ కట్టే ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్ల అసలు బండారం ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక దాడుల్లో బట్టబయలైంది. టీజీ సేఫ్ విభాగం ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసులతో కూడిన 22 ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు గోల్కొండ, చార్మినార్ జోన్లలో ఏకకాలంలో భారీ తనిఖీలు చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో నగరంలో అత్యంత పేరుగాంచిన షాగౌస్, హోటల్ నయాబ్, మెహఫిల్, సొహైల్ వంటి రెస్టారెంట్ల వంటగదుల్లో కనిపించిన దృశ్యాలు అధికారులనే నివ్వెరపరిచాయి.ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేసి తీవ్రమైన అపరిశుభ్రత, నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన మొత్తం 14 ప్రముఖ రెస్టారెంట్ల ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులను అధికారులు తక్షణమే సస్పెండ్ చేస్తూ, వాటి కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. తనిఖీల సందర్భంగా ప్రముఖ హోటళ్ల వంటగదుల్లో వెలుగుచూసిన పరిస్థితులు భయానకంగా ఉన్నాయి. కుళ్ళిపోయిన కూరగాయలు, ఫంగస్ పట్టిన ఆహార పదార్థాలు, ఎక్స్‌పైరీ అయిపోయిన సరుకులను యథేచ్ఛగా వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పచ్చి మాంసాన్ని, శాకాహార వంటకాలను నిబంధనలకు విరుద్ధంగా ఒకేచోట నిల్వ ఉంచడం, ఒకసారి వాడిన నూనెనే మళ్లీ మళ్లీ మరిగిస్తూ వంటలు చేస్తుండటం బయటపడింది.అన్నింటికంటే దారుణంగా.. వంటగదుల్లో ఎలుక రెట్టలు, బొద్దింకలు, ఈగలు స్వైరవిహారం చేస్తుండగా, కొన్నిచోట్ల కిచెన్లలో పిల్లులు తిరుగుతున్నట్లు అధికారులు నివేదికలో పేర్కొన్నారు. మురుగునీటి నిల్వలు, గ్రీజుతో పేరుకుపోయిన చిమ్నీలు, చితికిపోయిన ఫ్లోరింగ్ నడుమ..

సిబ్బందికనీసం ఆప్రాన్లు, హెయిర్‌నెట్స్ కూడా ధరించకుండా ఆహారాన్ని తయారు చేస్తున్నారు.లైసెన్సులు రద్దయిన 14 రెస్టారెంట్లలో శాలిబండలోని షాగౌస్ కేఫ్, నయాపూల్ హోటల్ నయాబ్, సంతోష్‌నగర్ లక్కీ రెస్టారెంట్, దిల్?సుఖ్?నగర్ మెహఫిల్, మలక్‌పేట్ సొహైల్ రెస్టారెంట్‌లతో పాటు టోలిచౌకి, సంతోష్ నగర్‌లలోని శ్రీ రాఘవేంద్ర ఉడిపి వెజ్ హోటళ్లు, గుడిమల్కాపూర్‌లోని శ్రీ బాలాజీ ఫ్యామిలీ ధాబా, సిద్ధిఖ్ కబాబ్ సెంట్రల్ కిచెన్, టోలిచౌకి అల్సబా, మాసబ్ ట్యాంక్ డైన్ హిల్, ఎంజేఆర్ రోడ్డులోని అక్షయ టిఫిన్స్, వెంకటేశ్వర హోటల్, రేతిబౌలిలోని అజీబో రాయల్ అరేబియన్ రెస్టారెంట్లుఉన్నాయి. ఇవన్నీ తక్షణమే తమ కార్యకలాపాలను నిలిపివే యాల్సిందేనని అధికారులు తేల్చిచెప్పారు.అలాగే, ఇంజిన్ బౌలిలోని ప్రతిష్టాత్మక తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్, శాలిబండ పిస్తా హౌస్, చార్మినార్‌లోని హోటల్ సబ్జీ, మండి ఎట్ 36 అరేబియన్ కిచెన్, సంతోష్‌నగర్ స్వీకార్ హోటల్, మాసబ్ ట్యాంక్ గోల్కొండ హోటల్ అండ్ రిసార్ట్స్, టోలిచౌకి ఇంపీరియల్ మల్టీక్యూసిన్ రెస్టారెంట్, బజార్‌ఘాట్ తైబా బేకరీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరారు.

సిటీ మధ్యలో రియల్ జోరు

హైదరాబాద్, : హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తోంది. అయితే ఒకప్పుడు రియల్ ఎస్టేట్‌కు కేంద్ర బిందువైన సెంట్రల్ హైదరాబాద్ ఇప్పుడు మళ్లీ జోరు కనబరుస్తోంది. పూర్వ వైభం దిశగా వడి వడిగా అడుగులు వేస్తోంది. పాత ఇళ్ల స్థానంలో కొత్త ఆకాశ హర్మ్యాలు వెలుస్తున్నాయి. ఆకాశాన్ని తాకేలా భవనాలతో అందరి చూపుని ఆకర్షిస్తోంది.దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ముందు వరుసలో ఉంటుంది. నగరం నలుమూలల విస్తరిస్తూ మల్టీనేషనల్ కంపెనీలను ఆకర్షిస్తోంది. అయితే, ఒకప్పుడు వ్యాపార, వాణిజ్య, నివాస, ఉపాధి కేంద్రాలకు కేంద్ర బిందువుగా ఉన్న సెంట్రల్ హైదరాబాద్ ఇప్పుడు మళ్లీ ఫోకస్‌లోకి వచ్చింది. మళ్లీ పూర్వ వైభవం దిశాగా అడుగులు వేస్తోంది. బషీర్‌బాగ్, సైఫాబాద్ వంటి ప్రాంతాల్లో ఆకాశ హర్మ్యాలు వెలిశాయి. ఎత్తయిన రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ భవనాలు నిర్మితమవుతున్నాయి. బేగంపేట విమానాశ్రయం తరలింపు, ట్రాఫిక్ సమస్యల వంటి వివిధ కారణాలతో ఈ ప్రాంతం శోభ తగ్గినా.. ప్రస్తుతం పాత భవనాల పునర్నిర్మాణం, పరిశ్రమల భూముల వినియోగంలో మార్పుల ద్వారా సరికొత్త రియల్ ఎస్టేట్ రంగును సంతరించుకుంటోంది. లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలు, ఆకాశహర్మ్యాల నిర్మాణాలు జోరందుకుంటున్నాయి.నగరంలోని కోర్ సిటీలో ఖాళీ స్థలాల లభ్యత దాదాపు శూన్యం కావడంతో డెవలపర్లు రీ-డెవలప్‌మెంట్ నమూనాపై దృష్టి సారించారు. ఒకప్పుడు ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న పరిశ్రమలను బయటకు తరలించే క్రమంలో, ప్రభుత్వం ఆ భూముల కేటగిరీని నివాస ప్రాజెక్టులకు మార్చడంతో భారీ ప్రాజెక్టులకు మార్గం సుగమమైంది. పాత ఐదంతస్తుల భవనాలు, ఫ్యాక్టరీలు, స్టూడియోలను కూల్చివేసి వాటి స్థానంలో 20 నుంచి 50 అంతస్తుల భారీ నివాస కాంప్లెక్స్‌లను నిర్మిస్తున్నారు. పంజాగుట్ట, బేగంపేట, అబిడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, సోమాజిగూడ, కవాడిగూడ, వీఎస్‌టీ, గోల్కొండ చౌరస్తాలలో భారీ హైరైజ్ ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చాయి.ఐటీ కారిడార్‌తో పోలిస్తే సెంట్రల్ హైదరాబాద్‌కు ఉన్న మౌలిక సదుపాయాలే దీని పునరుజ్జీవనానికి ప్రధాన కారణం. బస్సు, ఎంఎంటీఎస్ రైలు, మెట్రో కనెక్టివిటీ అందుబాటులో ఉండడం ప్లస్ పాయింట్. కేవలం 20 నుంచి 30 నిమిషాల్లో ప్రైవేట్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా గచ్చిబౌలి, హైటెక్ సిటీలకు చేరుకునే సౌలభ్యం ఉంది. నగరంలోనే అత్యుత్తమ విద్యా సంస్థలు, కార్పొరేట్ హాస్పిటళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, షాపింగ్ మాల్స్, హుస్సేన్ సాగర్ వంటి పర్యాటక ప్రాంతాలు సమీపంలోనే ఉన్నాయి.తరతరాలుగా సెంట్రల్ హైదరాబాద్‌లోనే నివసిస్తున్న వ్యాపారవేత్తలు, ఉద్యోగుల కుటుంబాలు తమ నివాసాలను నూతన జీవనశైలికి తగ్గట్టుగా అప్ గ్రేడ్ చేసుకోవాలని కోరుకుంటున్నారు. ఇన్నాళ్లూ సెంట్రల్ హైదరాబాద్‌లో లగ్జరీ అపార్ట్‌మెంట్లు లేక ఐటీ కారిడార్ వైపు వెళ్లిన వారు, ఇప్పుడు కోర్ సిటీలోనే అందుబాటులోకి వస్తున్న ఆధునిక ప్రాజెక్టులను ఎంచుకుంటున్నారు. కొరత, ప్రీమియం లొకేషన్ కారణంగా సెంట్రల్ హైదరాబాద్‌లో వస్తున్న ప్రాజెక్టులలో ప్లాట్ల, ప్రారంభ ధర రూ. 1 కోటికి పైనే పలుకుతోందని రియల్టర్లు పేర్కొంటున్నారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై కాంగ్రెస్ కసరత్తు.. రేసులో ఉన్నది వీరే

హైదరాబాద్ : తెలంగాణలో మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. దీంతో అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సందడి మొదలైంది. సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని మూడు స్థానాలను భర్తీ చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎస్సీ మాదిగ, బీసీ, ఓసీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే అంశంపై చర్చ జరుగుతోంది. ఇప్పటికే పలువురు నేతలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ పదవుల సందడి మొదలైంది. నవంబర్ 14తో ఖాళీ కానున్న మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. పదేళ్ల పాటు పార్టీ కోసం పనిచేసిన నేతలు ఇప్పుడు ఈ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. దీంతో ఎవరికి అవకాశం దక్కుతుందనే అంశం కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.మూడు స్థానాల్లో ఒకటి ఎస్సీ మాదిగ సామాజికవర్గానికి కేటాయించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ రేసులో దొమ్మాటి సాంబయ్య, నాగరిగారి ప్రీతమ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మరోవైపు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, చారుకొండ వెంకటేష్, కూడా తమ ప్రయత్నాలు చేస్తున్నారు.ఇక ఓసీ కోటాలో బ్రాహ్మణ సామాజికవర్గానికి అవకాశం కల్పించాలనే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వర్గం నుంచి హర్కర వేణుగోపాల్ పేరు ప్రధానంగా వినిపిస్తుండగా.. దయాసాగర్ పేరు కూడా చర్చలో ఉంది.మరోవైపు బీసీ సామాజికవర్గం నుంచి భారీగా ఆశావహులు ఉన్నారు. పద్మశాలి వర్గానికి అవకాశం దక్కవచ్చనే ప్రచారం జరుగుతోంది.

ఈ రేసులో ఈరవత్రి అనిల్, కైలాష్ నేత, సంగీశెట్టి జగదీశ్వర్, జక్కని అనితతో పాటు మరికొందరి పేర్లు వినిపిస్తున్నాయి. యాదవ సామాజికవర్గం నుంచి చరణ్ కౌశిక్ యాదవ్, లోకేష్ యాదవ్, లింగం యాదవ్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. మహిళా ప్రాతినిధ్యం కోణంలో నునీత రావు పేరు వినిపిస్తోంది.మొత్తంగా మూడు ఎమ్మెల్సీ స్థానాల భర్తీలో సామాజిక సమీకరణాలే కీలకం కానున్నాయి. పదవులు దక్కని నేతలకు ఏఐసీసీ కార్యదర్శులు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అవకాశం కల్పించే అంశం కూడా చర్చకు వస్తోంది. అయితే చివరకు కాంగ్రెస్ అధిష్టానం ఎవరికి అవకాశం కల్పిస్తుందనేది ఉత్కంఠగా మారింది

సోషల్ మీడియాలో జెన్ జీ బాబా..

లక్నో: ఆధ్యాత్మిక గురువులు తమ ప్రవచనాలు, బోధనల ద్వారా గుర్తింపు పొందుతుంటారు. అయితే బృందావన్‌కు చెందిన ఓ గురువు తన యంగ్ లుక్స్‌తో సోషల్ మీడియా స్టార్‌గా మారిపోయారు. ఆయనకు వచ్చిన 'జెన్ జీ బాబా' పేరు నెట్టింట ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. యవ్వనంగా కనిపించే రూపం, స్టైలిష్ లుక్స్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి.సోషల్ మీడియా పుణ్యమా అని రోజుకో కొత్త వ్యక్తి వెలుగులోకి వస్తున్నారు. కొందరు తమ టాలెంట్‌తో గుర్తింపు తెచ్చుకుంటే.. మరికొందరు ప్రత్యేక వ్యక్తిత్వంతో నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నారు. తాజాగా బృందావన్‌కు చెందిన శ్రీ శాశ్వత్ ఆచార్య ఆధ్యాత్మిక గురువుగా గుర్తింపు పొందారు. ఇన్‌స్టాగ్రామ్‌లో 'యంగ్ భగవత కథా వాచక్'గా పరిచయం చేసుకున్నారు. బృందావన్‌లోని శ్రీధామ్ గోదా విహార్ మందిర్‌కు పీఠాధీశ్వరుడిగా వ్యవహరిస్తున్నారు. భాగవత కథలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పడం ఆయన వృత్తి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే మతపరమైన కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటుంటారు.తన సోషల్ మీడియా ఖాతాల్లో ఈ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఎప్పటికప్పుడు పోస్ట్ చేస్తుండటంతో ఫాలోవర్ల సంఖ్య విపరీతంగా పెరిగింది. అతని యూట్యూబ్ ఛానల్‌లో ఆధ్యాత్మిక ప్రవచనాలు, వివిధ కోర్సులకు సంబంధించిన వీడియోలు అందుబాటులో ఉన్నాయి.సాధారణంగా ఆధ్యాత్మిక గురువులు ప్రవచనాలు, బోధనల ద్వారా ప్రజల్లో గుర్తింపు పొందుతుంటారు. కానీ శాశ్వత్ ఆచార్య విషయంలో మాత్రం పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. యవ్వనంగా కనిపించే రూపం, స్టైలిష్ లుక్స్ నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆయన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు సరదాగా 'జెన్ జీ బాబా' అని పిలవడం ప్రారంభించారు. దీంతో ఆయన పోస్టుల కింద కామెంట్ల వర్షం కురుస్తోంది.శాశ్వత్ ఆచార్య ఫొటోలు, వీడియోలు చూసిన నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. ఆయనను చూసిన తర్వాత తమకు కూడా ఆధ్యాత్మికతపై ఆసక్తి పెరుగుతోందంటూ కొందరు సరదాగా కామెంట్లు చేస్తున్నారు. చర్మ సౌందర్యం రహస్యమేంటని సరదాగా ప్రశ్నిస్తున్నారు. ఆశీర్వాదాల కోసం వస్తూ ఆకర్షణకు అభిమానులుగా మారిపోతున్నారని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తానికి ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పే యువ గురువు యంగ్ లుక్స్‌తో సోషల్ మీడియా స్టార్‌గా మారిపోయారు. ఆయనకు వచ్చిన 'జెన్ జీ బాబా' పేరు ఇప్పుడు నెట్టింట ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

ఇక అర్జిదారు ఇంటికే మీసేవ సేవలు..

హైదరాబాద్ : మీ సేవ కేంద్రాలకు వెళ్లాల్సిన పనిలేదుఇంటికే వద్దకే ప్రతినిధులుటోల్‌ఫ్రీ నంబర్ రిలీజ్ చేసిన మంత్రి శ్రీధర్ బాబు.తెలంగాణ పౌరులకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా, పారదర్శకంగా అందించే దిశగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక అడుగు వేశారు. ప్రభుత్వ సేవలను నేరుగా ప్రజల ఇళ్ల వద్దకే చేర్చేందుకు ఉద్దేశించిన 'మీ సేవ డోర్‌స్టెప్ డెలివరీ' సేవల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. పౌరులు మీ సేవా కేంద్రాలు, ఆధార్ సెంటర్ల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, సుదీర్ఘమైన క్యూలలో నిలబడే ఇబ్బందులకు శాశ్వతంగా చెక్ పెడుతూ ప్రభుత్వం ఈ నూతన సాంకేతిక వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది.ఇంటి వద్దకే ఆరు రకాల సేవలు 1100 టోల్‌ఫ్రీ నంబర్‌తో బుకింగ్. ఈ పథకం ద్వారా ఆదాయం, కులం, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ నమోదు, వివరాల అప్‌డేట్ సేవలను నేరుగా ఇంటి వద్ద నుంచే పొందే వెసులుబాటు లభిస్తుంది. ప్రజలు కేవలం 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా లేదా మీ సేవా పౌరుల పోర్టల్ ద్వారా తమకు కావలసిన సమయానికి స్లాట్ సేవలను బుక్ చేసుకోవచ్చు. బుక్ చేసుకున్న సమయానికి మీ సేవా ప్రతినిధులు నేరుగా ఇంటికే వచ్చి అవసరమైన వివరాలను నమోదు చేసుకుని, నిబంధనల ప్రకారం వర్తించే రుసుముతో సేవలందిస్తారు.గ్రేటర్ పరిధిలో పైలట్ ప్రాజెక్ట్ తొలి నెలలోనే విశేష స్పందన..ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రాంతాల్లో ప్రారంభమైన ఈ డోర్‌స్టెప్ సేవలకు ప్రారంభమైన తొలి నెలలోనే ప్రజల నుండి ఊహించని రీతిలో భారీ స్పందన లభించింది.

ప్రకాష్ రాజ్ కు అవకాశాలు తక్కువ

బెంగళూరు, : దశాబ్దాలుగా వర్సటైల్ నటుడిగా భారతీయ సినిమాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రకాష్ రాజ్, ఈమధ్య కాలంలో తరచూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా తనకు చిత్ర పరిశ్రమలో అవకాశాలు తగ్గడానికి రాజకీయాలు మాట్లాడటమే కారణమంటూ ఆయన భార్య పోనీ వర్మతో మీడియా ఇంటర్వ్యూల్లో చెప్పిస్తున్నారు.ప్రకాష్ రాజ్ ఈనాటి నుంచి కాదు, కొన్నేళ్లుగా బహిరంగంగా రాజకీయ వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. అంతటి తీవ్రమైన రాజకీయ అభిప్రాయాలు వ్యక్తం చేసిన కాలంలోనూ ఆయనను ఇండస్ట్రీ ఆదరించింది, వరుస అవకాశాలు ఇచ్చింది.మరి ఇప్పుడు అవకాశాల గ్రాఫ్ కాస్త తగ్గేసరికి రాజకీయాల వల్లే తనను తొక్కేస్తున్నారంటూ నెపం నెట్టేయడం ఎక్కడి న్యాయమనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.ఒక నటుడు రాజకీయాల్లోకి వచ్చినంత మాత్రాన సినీ పరిశ్రమ వారిని దూరం పెడుతుందనుకోవడం పూర్తిగా అపోహే. చలనచిత్ర చరిత్రను పరిశీలిస్తే ఎన్టీఆర్, ఎంజీఆర్, కమల్ హాసన్, పవన్ కళ్యాణ్ వరకు ఎంతో మంది నిర్మాణాత్మక రాజకీయాలు చేస్తూనే సినిమాల్లోనూ రికార్డు విజయాలు సాధించారు. రాజకీయ అభిప్రాయాలు ఉన్న ప్రతి నటుడికి ఇండస్ట్రీ ఎప్పుడూ రెడ్ కార్పెట్ పరచి నెత్తిన పెట్టుకోవాలని కోరుకోవడం కూడా సమంజసం కాదు. వయసు రీత్యా పాత్రల ఎంపిక మారడం, నూతన నటీనటుల రాక, ప్రేక్షకుల అభిరుచుల్లో మార్పుల వల్ల ఎంతో మంది దిగ్గజ నటులకు అవకాశాల తీవ్రత తగ్గుతుంటుంది. కానీ దానికి తమ సొంత రాజకీయ ఎజెండాను జోడించి సానుభూతి పొందే యత్నం చేయడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్న వస్తోంది.ఇక రాజకీయంగా పవన్ కళ్యాణ్‌పై నిత్యం ట్విట్టర్ వేదికగా విమర్శలు గుప్పించే ప్రకాష్ రాజ్, వ్యక్తిగత ప్రాధాన్యతలకు పవన్ కళ్యాణ్ ఇచ్చే గౌరవాన్ని విస్మరిస్తున్నారు. సిద్ధాంత పరంగా విభేదాలు ఉన్నప్పటికీ, ప్రకాష్ రాజ్‌లోని నటుడిని గౌరవిస్తూ పవన్ కళ్యాణ్ తన అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం ఓజీ లో ఆయనకు కీలక పాత్ర ఇచ్చారు. రాజకీయాలు వేరు, వృత్తి వేరు అనే ఉదారతను పవన్ కళ్యాణ్ నిరూపించినప్పటికీ.. వార్తల్లో నిలిచేందుకో మళ్లీ పవన్ పైనే నిందలు వేయడం ప్రకాష్ రాజ్ ద్వంద్వ వైఖరికి నిదర్శనంగా కనిపిస్తోంది.సినీ పరిశ్రమ అనేది కేవలం సృజనాత్మకత, వ్యాపార సూత్రాల ఆధారంగా నడుస్తుంది తప్ప, కేవలం ఒకరి రాజకీయ అభిప్రాయాల ఆధారంగా అవకాశాలను నిలిపివేసేంత చిన్న మనస్తత్వంతో ఉండదు.

మురసు తుపాను ప్రభావంతో తెలంగాణలో వానలు..

- తెలంగాణకు మురసు తుపాను ముప్పు : నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు వాతావరణశాఖ హెచ్చరికలు జారీ



హైదరాబాద్ : బంగాళాఖాతంలో ఏర్పడిన మురసు తుపాను ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. నేటి నుంచి గురువారం వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా మంగళవారం కొన్ని జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్, రెడ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేసింది. తుపాను ప్రభావంతో గంటల వ్యవధిలోనే వర్ష తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. మురసు తుపాను మంగళవారం ఉదయం ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు?నరసాపురం మధ్య తీవ్ర తుపానుగా మారి తీరం దాటే అవకాశం ఉంది. అనంతరం బుధ, గురువారాల్లో మధ్య తెలంగాణ జిల్లాల వైపు కదులుతూ క్రమంగా బలహీనపడవచ్చని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఏ రోజు ఏయే జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉంటుందనే వివరాలను హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ ఎస్. స్టెల్లా వెల్లడించారు.సోమవారం రాష్ట్రంలోని ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్, మేడ్చల్?మల్కాజిగిరి, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల్లో భారీ వర్షాలు కురవవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మంగళవారం వర్ష తీవ్రత మరింత పెరగనుందని చెప్పారు. ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాల్లో 20 సెంటీమీటర్లకు పైగా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ఈ ప్రాంతాల్లోనూ అతి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయన్నారు.బుధవారం తుపాను ప్రభావం మరిన్ని జిల్లాలకు విస్తరించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగులు, వంకలు, చెరువులు, కాలువల సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాల వారీగా వాతావరణ శాఖ జారీ చేసే తాజా హెచ్చరికలను గమనిస్తూ అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని చెబుతున్నారు

తిష్ఠాత్మకంగా 85వ ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సమావేశం నిర్వహణ

- నవంబర్ 19 నుంచి 22 వరకు హైదరాబాద్‌లో సదస్సు -కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం ఎఖీఅను ప్రీ 'ఇన్వెస్ట్ తెలంగాణ' సమ్మిట్‌గా తీర్చిదిద్దాలి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్ : 85వ ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (ఎఖీఅ) సమావేశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనుందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ నెల 19 నుంచి 22 వరకు జరగనున్న ఈ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.నవంబర్ 19న కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సమావేశాన్ని ఘనంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పలువురు కేంద్ర మంత్రులు, సహాయ మంత్రులు, వివిధ రాష్ట్రాల రోడ్లు, భవనాల శాఖ మంత్రులు, ఇతర దేశాల ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల డెలిగేట్లు హాజరుకానున్నారని తెలిపారు.సదస్సుకు వచ్చే అతిథులకు వసతి, రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా ప్రత్యేకంగా 'తెలంగాణ పెవిలియన్' ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఇండియన్ రోడ్ కాంగ్రెస్‌పై అన్ని మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని మంత్రి సూచించారు. హైదరాబాద్ విమానాశ్రయం, మెట్రో స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ప్రజా రవాణా కేంద్రాల్లో హోర్డింగులు, ప్రత్యేక విజువల్ ప్రకటనలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు విమానాశ్రయాలు, మెట్రో రైళ్లలోనూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో డిసెంబర్‌లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా జరగనున్న గ్లోబల్ సమ్మిట్ 'ఇన్వెస్ట్ తెలంగాణ'కు ఇండియన్ రోడ్ కాంగ్రెస్ ప్రీ-సమ్మిట్‌గా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సదస్సు ద్వారా తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేయాలని, రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఆత్మగౌరవం ఏంటో కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియదు



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్టేషన్లో కొట్టుమిట్టాడుతున్నట్లు కనిపిస్తుంది. ప్రస్టేషన్లో ఏం మాట్లాడుతున్నారో ఏం పనులు చేస్తున్నారో అర్థం కావడం లేదు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ నీచ , నికృష్ట , రోత రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎప్ నేత గౌతం ప్రసాద్ ఆరోపించారు.బల్మూరి వెంకట్ పై రాజకీయంగా విమర్శలు వచ్చినప్పుడు కుటుంబ సభ్యుల్ని వాడుకుంటున్నాడు. నీతిలేని నీతిమాలిన మతిమాలిన రాజకీయాలు చేస్తున్నారు. దొంగే దొంగ దొంగ అన్నట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులైన కేసీఆర్, కేటీఆర్ హరీష్ రావు పై అద్దంకి దయాకర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు దోచుకున్నారని అద్దంకి దయాకర్ మాట్లాడుతున్నారు. అద్దంకి దయాకర్ ప్రభుత్వంలో ఉన్నాడో పందులు కాస్తున్నాడో అర్థం కావడం లేదు. అద్దంకి దయాకర్ ఏడుపు పెడబొబ్బలు రేవంత్ రెడ్డి పెడబొబ్బలు ఈరోజు కొత్త ఏం కాదు గత ఏడు సంవత్సరాల నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతుంది చేసిన ఆరోపణ ఒక్కటంటే ఒక్కటి నిరూపితమైందా... కేసీఆర్ కు 1000 ఎకరాలు ఉందని రేవంత్ రెడ్డి ఎక్కడపడితే అక్కడ మాట్లాడిండు. ఎర్రవల్లిలో 325 సర్వే నంబర్ భూమిని కేసీఆర్ ఆక్రమించుకున్నాడని కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ఎర్రవల్లిలో కేసీఆర్ ఇంచు భూమి ఆక్రమించుకునట్లు నిరూపించగలిగారా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ సోల్లు వాగుడు మతిలేని మాటలతో తెలంగాణ ప్రజలకు ఏం చెప్పదలుచుకున్నారు.. ఆత్మగౌరవం గురించి మాట్లాడే నైతికత కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు. ఆత్మగౌరవం ఏంటో కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియదు. ఆంధ్ర నాయకుల దగ్గర తెలంగాణ ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డి తాకట్టు పెట్టాడు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత నాయకుడు కేసీఆర్ ను పట్టుకొని కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. మీకు మాకు పోలికా అని మాట్లాడే అద్దంకి దయాకర్ . కేటీఆర్ , హరీష్ రావుకు కాంగ్రెస్ నాయకులకు ఏమైనా పోలిక ఉందా.. సబ్జెక్టు సరుకు లేని సన్నాసులు దద్దమ్మలు మా నాయకుల పై మాట్లాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ బ్లాక్ పార్టీని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. బ్లాక్ పార్టీ ఎవరిదో ప్రజలకు తెలుసు. రేవంత్ రెడ్డినే పెద్ద బ్లాక్ , రేవంత్ రెడ్డి ఎవరి సంకనాకుతున్నాడో అందరికీ తెలుసు. రేవంత్ రెడ్డిలానే అద్దంకి దయాకర్ ఎవరి సంక నాకుతున్నాడో తెలుసు. పరువునష్టం దావా వేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఏడుస్తున్నారు . ఆడబిడ్డలతో అక్రమ సంబంధం అంటగట్టడం రాజకీయ విమర్శ అవుతుందా అద్దంకి దయాకర్.. వ్యక్తిత్వ హననానికి పాల్పడితే రాజకీయ విమర్శ అవుతుందా అదంకి దయాకర్.. అద్దంకి దయాకర్ మెడలో ఉన్నది బుర్రనో పెండనో అర్థం కావడం లేదు. బొచ్చు గురించి మాట్లాడుతూ బొచ్చు రాజకీ యాలు కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని అద్దంకి దయాకర్ మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో అద్దంకి దయాకర్ కు భవిష్యత్తు లేనేలేదు. తెలంగాణ రాష్ట్రాన్ని కడుపులో పెట్టుకొని చూసిన నాయకుడు కేసీఆర్. రాజకీయ విమర్శ చెయ్యకుండా ఎత్తు పొడవుల గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారు. వ్యక్తిగత విమర్శలు చేసిన వారు ఇప్పటికే బహిరంగ క్షమాపణలు చెప్పారు. తొందరలోనే మీరు బహిరంగ క్షమాపణలు చెప్పే పరిస్థితి వస్తుంది. బిఆర్ఎస్ నాయకులను తంతా అని అద్దంకి దయాకర్ తోడ గొడుతున్నాడు. అద్దంకి దయాకర్ తోడను చీల్చి పడేసి , ముక్కలు ముక్కలు చేస్తాం జాగ్రత్తఅని హెచ్చరించారు.

పేద ప్రజలకు మరిన్ని సరుకులు



హైదరాబాద్ : కరవు పరిస్థితులు తలెత్తవచ్చన్న ఆందోళనల నేపథ్యంలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం రేషన్ కార్డులపై పంపిణీ చేస్తున్న సన్నబియ్యంతో పా టు కందిపప్పు, గోధుమపిండి, పామాయిల్, చక్కెర, చింతపండు, కారంపొడి వంటి మరిన్ని సరుకులను అందించే ప్రతిపాదనను తీవ్రంగా పరిశీలిస్తోంది.ఈ ప్రతిపాదన సాధ్యాసాధ్యాలపై సమగ్రంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల అవసరాలు, సరుకుల సేకరణకు ఏర్పాట్లు, ఎంత పరిమాణంలో ఇవ్వాలి? ఎంతకాలం కొనసాగించాలి? బడ్జెట్‌పై పడే భారం వంటి అంశాలను అంచనా వేయాలని సూచించారు. ఆర్థిక, లాజిస్టిక్స్ పరమైన అంశాలు కొలిక్కి వస్తే, వచ్చే సంక్రాంతి నాటికి ఈ పథకాన్ని ప్రారంభించే అవకాశం ఉందని తెలుస్తోంది.రాష్ట్రంలో ప్రస్తుతం 1.06 కోట్ల ఆహార భద్రత కార్డులపై సుమారు 3.42 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరికి నెలకు తలసరి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నారు. ఇందుకు నెలకు 2.18 లక్షల టన్నుల బియ్యం అవసరం. భవిష్యత్ అవసరాల దృష్ట్యా 14 నెలలకు సరిపడా ఆహార ధాన్యాల బఫర్ స్టాక్‌ను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం గోదాముల్లో 9.64 లక్షల టన్నుల బియ్యం నిల్వ ఉండగా, కస్టమ్ మిల్లింగ్ రైస్, ఇతర మార్గాల ద్వారా మరో 18.39 లక్షల టన్నులు సమకూరనున్నాయి. ఈ నిల్వలు 2027 సెప్టెంబర్ వరకు సరిపోతాయని అధికారులు భావిస్తున్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో రేషన్ షాపుల ద్వారా పలు రకాల నిత్యావసరాలను అందించేవారు. 2023లో అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ కూడా ఇదే తరహాలో పంపిణీని విస్తరిస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ దిశగానే ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బహిరంగ మార్కెట్‌లో ధరల పెరుగుదల నుంచి ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా ఈ పథకాన్ని రూపొందిస్తున్నారు. అధికారులు ఇచ్చే నివేదిక ఆధారంగా ఏయే సరుకులు ఎంత పరిమాణంలో ఇవ్వాలనే దానిపై కేబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుంది.

వడ్లకు రికార్డ్ ధర.. జై శ్రీరామ్ రికార్డ్

తెలంగాణ రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ సిరుల పంట పండిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో వరి ధాన్యానికి ఎన్నడూ లేనంత రికార్డు స్థాయిలో ధర లభిస్తోంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో 'జై శ్రీరామ్' రకం వడ్లు ఏకంగా క్వింటాలుకు రూ. 5,016 పలికి ఆల్ టైమ్ రికార్డు సృష్టించాయి. రాష్ట్రవ్యాప్తంగా నల్గొండ, కరీంనగర్, ఖమ్మం వంటి జిల్లాల్లో సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 3,000 నుంచి రూ. 3,500 వరకు ధర లభిస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు గతేడాదితో పోలిస్తే సుమారు 14 శాతం తగ్గడం, ఎల్ నినో ప్రభావం వంటి కారణాలతో దిగుబడిపై అంచనాలు మారాయి. ఇదే సమయంలో కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి పొరుగు రాష్ట్రాల నుంచి ప్రైవేట్ వ్యాపారులు, రైస్ మిల్లర్ల నుంచి భారీ డిమాండ్ ఏర్పడింది. కొందరు వ్యాపారులు రైతులకు అడ్వాన్సులు ఇచ్చి మరీ పంటను కొనుగోలు చేస్తుండటంతో బహిరంగ మార్కెట్‌లో పోటీ పెరిగింది. ఫలితంగా, ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే బహిరంగ మార్కెట్ ధర చాలా ఎక్కువగా ఉండటం గమనార్హం. ప్రభుత్వం ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,461 మద్దతు ధర ప్రకటించగా, ఎంపిక చేసిన 7 సన్న రకాలకు రూ. 500 బోనస్ ఇస్తోంది. దీంతో ప్రభుత్వానికి అమ్మితే రైతుకు గరిష్ఠంగా రూ. 2,961 లభిస్తుంది. అయితే, బహిరంగ మార్కెట్‌లో రూ. 3,500 ధర పలుకుతుండటంతో రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వైపు చూడటం లేదు. ఇది ప్రజా పంపిణీ వ్యవస్థ (ఖఆూ) కోసం సన్న బియ్యాన్ని సేకరించాలనుకుంటున్న ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది. మరోవైపు, ఈ ధరల పెరుగుదల ప్రభావం సామాన్య వినియోగదారులపై పడుతోంది. రిటైల్ మార్కెట్‌లో సన్న రకం బియ్యం కిలో ధర రూ. 90 నుంచి రూ. 100కి చేరింది."వరికి ఒక్కసారిగా ఇంత ధర పెరుగుతుందని అనుకోలేదు. పెరిగిన ధరలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది" అని ఓ రైతు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాగా, సన్న రకం బియ్యం ధరల పెరుగుదలకు ఎల్ నినో ప్రభావమే కారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో తాను సన్న రకం వరి సాగును ప్రోత్సహించినప్పుడు విమర్శలు వచ్చాయని, కానీ ఇప్పుడు దాని ప్రయోజనం రైతులకు అందుతోందని ఆయన వ్యాఖ్యానించారు.ప్రస్తుతం 'జై శ్రీరామ్' రకంతో పాటు, ఆర్ఎన్ఆర్ వంటి ఇతర సన్న రకాలకు కూడా క్వింటాలుకు రూ. 4,300 వరకు ధర పలుకుతోంది. రాబోయే నవంబర్, డిసెంబర్ నెలల్లో పంట కోతలు పూర్తిస్థాయికి చేరిన తర్వాత ధరల తీరు ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. దీవించటం నాన్నవంత.ుఆకలితీర్చటం అమ్మవంతు అయితే, ఆశలుతీర్చటం నాన్నవంతు. అమ్మప్రేమ అనుక్షణం బహిర్గతమౌతుంటుంది,నాన్నదీవెన ప్రతిక్షణం అంతర్గతంగానే ఉంటుంది.అమ్మగుండెలో పిల్లల సుఖానికి సంబంధించిన ఆలోచనే ఉంటుంది. నాన్నగుండెలో పిల్లల క్షేమానికి అనుబంధించిన ఆవేదనే ఉంటుంది.అమ్మఆరాటాన్ని కన్నీళ్లు చెపుతాయి, నాన్నఆత్రుతని కళ్ళు మాత్రమె చెపుతాయి. కనిపించే ఆరాటం అమ్మది,కనిపించని పోరాటం నాన్నది.అమ్మకి లైకులెక్కువ,నాన్నకి షాకులెక్కువ.అమ్మ ఏడవటం కనిపిస్తుంది,నాన్నఎద చెరువవటం కనిపించదు.గుర్తింపు తెచ్చుకున్న దేవత అమ్మ,గుర్తింపు పొందలేని దేవుడు నాన్న.పిల్లల జీవితానికి అమ్మ ఒకకళ అయితే,నాన్న తళతళ.కనిపించే దేవత అమ్మ అయితే, కనపడని దేవుడు నాన్న.పిల్లల ఓట్లే అమ్మకు ఆస్తి, నాన్నకు మాత్రం అన్నీ నాస్తి.

తెలంగాణలో కరవు కోరలు..

31 జిల్లాల్లోని 365 మండలాల్లో తీవ్ర ప్రభావం



హైదరాబాద్: తెలంగాణలో నెలకొన్న ఎల్‌నీనో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 33 జిల్లాలకు గాను పెద్దపల్లి, హైదరాబాద్ మినహా 31 జిల్లాల్లోని 365 మండలాల్లో కరవు పరిస్థితులు నెలకొన్నట్లు ప్రకటించింది. వీటిలో 111 మండలాల్లో తీవ్రస్థాయిలో, 254 మండలాల్లో మధ్యస్థంగా కరవు పరిస్థితులు ఉన్నట్లు తెలిపింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కరవు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే చర్యలు ప్రారంభించాలని కలెక్టర్లను ఆదేశించారు.ఈ ఏడాది వర్షాకాలంలో (జూన్ నుండి సెప్టెంబరు) ఎల్‌నీనో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 17 శాతం లోటు వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం 740.6 మి.మీ. ఉండాల్సింది పోయి కేవలం 615.5 మి.మీ. మాత్రమే నమోదైంది. వానాకాలం పంటల సీజన్ అక్టోబరు 30తో ముగుస్తుండటంతో విపత్తుల నిర్వహణ చట్టం-2005 ఆధారంగా ఈ కరవు మండలాల ప్రకటనను విడుదల చేశారు.18 జిల్లాల్లో సాగు నీరు లేక పంటల విస్తీర్ణం పడిపోయింది. రాష్ట్రంలో సాధారణంగా 139.28 లక్షల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా, కేవలం 126.06 లక్షల ఎకరాలకు పరిమితమైంది.వరి సాగు విస్తీర్ణం 69.19 లక్షల ఎకరాల నుంచి 57 లక్షల ఎకరాలకు (18% తక్కువ) పడిపోయింది.భారీ, మధ్య తరహా ప్రాజెక్టుల్లో 585 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి గాను ప్రస్తుతం కేవలం 179.63 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. దీంతో తాగునీరు, వ్యవసాయం, విద్యుత్ ఉత్పత్తితో పాటు పశువుల మేతకు తీవ్ర కొరత ఏర్పడింది.సూర్యాపేట, నారాయణపేట, జోగులాంబ గద్వాల, హనుమకొండ, సంగారెడ్డి, వికారాబాద్‌లలోని అన్ని మండలాలను కరవు బాధిత ప్రాంతాలుగా ప్రకటించారు. తక్షణ ఉపశమన చర్యలు

కరవు తీవ్రతను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లకు పలు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఎన్డీఆర్ఎఫ్ నిధుల నుంచి అర్హులైన రైతుల ఖాతాల్లోకి నేరుగా పెట్టుబడి రాయితీ జమ చేయనున్నారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సహకారంతో పంట రుణాలను రీషెడ్యూల్ చేయాలని, బ్యాంకులు బలవంతపు వసూళ్లకు దిగకుండా చూడాలని ప్రభుత్వం ఆదేశించింది. తాగునీటి ఎద్దడి లేకుండా మున్సిపాలిటీలు, అర్బన్ ఏరియాల్లో చర్యలు చేపట్టడంతో పాటు, పశువుల కోసం ప్రత్యేక శిబిరాలు, పశు గ్రాసం పంపిణీ చేపట్టాలని ఆదేశించింది. వీబీ జీరాంజీ కింద అదనపు ఉపాధి పనులను గుర్తించి కూలీలకు పనులు కల్పించనున్నారు. తీవ్ర కరవు ఉన్న మండలాల్లో 7 రోజుల్లోగా గ్రామస్థాయి డేటాను సేకరించి కేంద్ర వ్యవసాయ, హోం శాఖలకు పంపాలని ప్రణాళికా శాఖను ఆదేశించింది. కరవును ఎదుర్కొనేందుకు రూ.20,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. తక్షణమే కేంద్ర బృందాలను పంపి నష్టాన్ని అంచనా వేయాలని, విపత్తు నిర్వహణ నిధులను విడుదల చేయాలని కోరింది. ఉపాధి హామీ (వీబీ జీరాంజీ) కింద 100 శాతం కేంద్ర నిధులతో అదనంగా 50 పనిదినాలను కల్పించాలని విజ్ఞప్తి చేసింది. 1,500 మెగావాట్ల అదనపు విద్యుత్, అదనపు ఎరువులతో పాటు 2026-27 ఎఫ్ఆర్బీఎం రుణ పరిమితిని 3 శాతం నుండి 3.5 శాతానికి పెంచాలని శాసనసభ తీర్మానం మేరకు కేంద్రానికి నివేదించింది.

జనగామ రైల్వేస్టేషన్‌కు నయా లుక్

రూ.25 కోట్లతో ఆధునిక హంగులు



వరంగల్, ,అమృత్ భారత్ రైల్వేస్టేషన్ పథకం కింద రూ. 25 కోట్లతో జనగామ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు పూర్తయ్యాయి. ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారం, సాంస్కృతిక చిత్రాలు, విస్తరించిన ప్లాట్‌ఫాంలు, ఏసీ?నాన్ ఏసీ వెయిటింగ్ హాళ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, లిఫ్టులు, డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు అందుబాటులోకి వచ్చాయి. అయితే స్టేషన్ ఆవరణలో కోతుల బెడద, ఫుట్ ఓవర్ బ్రిడ్జి వినియోగంలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.తెలంగాణలో రైల్వే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా జనగామ రైల్వేస్టేషన్‌ను అత్యాధునికంగా అభివృద్ధి చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమృత్ భారత్ రైల్వేస్టేషన్ పథకం కింద సుమారు రూ. 25 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. సికింద్రాబాద్?కాజీపేట రైలుమార్గంలో కీలకంగా ఉన్న ఈ స్టేషన్ ఇప్పుడు ఆధునిక హంగులు, ఆకర్షణీయమైన నిర్మాణాలు, మెరుగైన ప్రయాణికుల సౌకర్యాలతో కొత్త శోభను సంతరించుకుంది. గతంలో సాధారణ రూపంలో కనిపించిన స్టేషన్ ప్రాంగణం ప్రస్తుతం విశాలమైన ప్రవేశ మార్గాలు, సుందరీకరణ, ఆధునిక వసతులతో ప్రయాణికులను ఆకట్టుకుంటోంది.స్టేషన్ ప్రధాన ప్రవేశ ద్వారాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు భవన గోడలపై స్థానిక సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక చిత్రాలు రూపొందించారు. ఆలయ గోపురాలను తలపించే నిర్మాణ శైలి స్టేషన్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రాంగణంలో విశాలమైన రహదారులు, టైల్స్‌తో నిర్మించిన నడక మార్గాలు, పచ్చిక బయళ్లను ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడంతో పాటు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచేలా సుందరీకరణ పనులు చేపట్టారు. దీంతో స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి.రైళ్ల రాకపోకలు, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్లాట్‌ఫాంలను విస్తరించి ఆధునికీకరించారు. రైళ్ల కోసం వేచి ఉండే ప్రయాణికుల సౌకర్యార్థం ఏసీ, నాన్-ఏసీ వెయిటింగ్ హాళ్లను ఆధునిక ఫర్నీచర్‌తో సిద్ధం చేశారు.

డబ్బుకోసమే నటిగా మారాను....



కోలీవుడ్ స్టార్ బ్యూటీ శృతి హాసన్ తెలుగు, తమిళ, హిందీ భాషల్లో స్టార్ హీరోయిన్‌గా తనదైన నటనతో ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశారు. కేవలం హీరోయిన్‌గానే కాకుండా దర్శకురాలిగా, సింగర్‌గా తన టాలెంట్‌తో తనదైన ముద్ర వేశారు. ప్రస్తుతం ట్రైన్, ఆకాశంలో ఒకతార వంటి చిత్రాలతో బిజీగా ఉన్న శృతి హాసన్ తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొని చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.
సినిమాల గురించి, తన కెరీర్ ఆరంభం గురించి ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. తాను ఇండస్ట్రీలోకి రావడానికి గల అసలు కారణం డబ్బేనని శృతి హాసన్ కుండబద్దలు కొట్టారు. స్వయంగా ఇండిపెండెంట్ మ్యూజికల్ ఆల్బమ్స్ చేసుకోవడానికి తనకు డబ్బులు అవసరం అయ్యాయని,సరిగ్గా అదే సమయంలో బాలీవుడ్ నుంచి 'లక' చిత్రంలో నటించే అవకాశం రావడంతో వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఆతర్వాత వరుసగాఆఫర్లు రావడంతో అదే తన ప్రధాన వృత్తిగా మారిపోయిందని వెల్లడించారు. అలాగే చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించడం వెనుక కూడాఆసక్తికరమైన నేపథ్యం ఉందని చెప్పారు. తన తల్లిదండ్రులు కమల్ హాసన్, సరిత వృత్తి పరంగా చాలా స్ట్రిక్ట్‌గా ఉంటారని తెలిపారు. అప్పట్లో నాన్నతో కలిసి షూటింగ్‌లకు వెళ్లేదాన్నని, ఆసమయంలో ఆయన తెరకెక్కించిన'హేరామ్'సినిమా కోసం అనుకోకుండా బాలనటిగా నటించాల్సి వచ్చిందని గుర్తుచేసుకున్నారు.

వారిని దేవుడే కాపాడాలి...!



కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న నటి పూనమ్ కౌర్.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ సంచలన పోస్టులతో వార్తల్లో నిలుస్తుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా మరోసారి ఈమె పెట్టిన పోస్ట్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ దర్శకుడిని ఉద్దేశిస్తూ.. 'ఏమాత్రం ఆదర్శం లేని, వంద శాతం ప్రచారం చేసుకునే ఈ దర్శకుడి నుంచి నటీనటులను, నిర్మాతలను దేవుడే కాపాడాలి. హనీ ట్రాప్, మూఢనమ్మకాల ట్రాపింగ్‌తోనే ఇతను తన జీవితాన్ని గడుపుతుంటాడు. ఈ వ్యక్తికి అసలు ఎలాంటి ఆదర్శం లేదు. కాబట్టి ఇతనికి దూరంగా ఉండండి. ఈ తాంత్రికుడు, నకిలీ గురువు నుంచి అమాయకులను ఆ దేవుడే కాపాడాలి' అంటూ ఎవరి పేరును ప్రస్తావించకుండా పూనమ్ చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. అలాగే అంతటితో ఆగకుండా 'ఏకే అనేది మరో నటుడి విషయంలో 'అజ్ఞాతవాసి' లాంటిది.. అంతే' మరోపోస్ట్ పెట్టింది. దీంతో ఈమె ఇన్‌డైరెక్ట్‌గా దర్శకుడు త్రివిక్రమ్‌ను ఉద్దేశించే ఈ పోస్టులు పెడుతుందని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు. కాగా.. ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేష్ హీరోగా తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47' సినిమా విడుదల వాయిదా పడిన నేపథ్యంలోనే పూనమ్ ఈ పోస్టులు చేశారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

థియేటర్లని పెంచాం..



మనోజ్ కుమార్ దర్శకత్వంలో మహారత్న ప్రొడక్షన్స్, ఎస్.కే పిక్చర్స్, వనిల్లా ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్లపై చందు శ్రీనివాస్, సురేష్ కొండేటి, మమత దేవేంద్ర ఎం సంయుక్తంగా నిర్మించిన సినిమా 'ప్రేమనే ఊరిలో'. శ్రీ రామ్, రామికా శివు, తపస్విని పూణచ్చ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇటీవలే ప్రేక్షకుల ముందు కొచ్చిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ తో సక్సెస్ ఫుల్ గా ప్రదర్శితమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా గ్రాండ్ సక్సెస్ మీట్ ను నిర్వహించారు. ఈ వేదుకలో అతిథిగా పాల్గొన్న నటుడు సాయికుమార్ మాట్లాడుతూ,'ఇది ఆల్‌రౌడీ ఫ్రూవ్డ్ ఫిలిం. ఇప్పటికే మంచి విజయం సాధించింది. ఇది ప్రతి ఒక్కరూ ప్రేమించే సినిమా, ఎక్సిపీరియన్స్ చేసే సినిమా. మన సినిమా. మన మట్టి సినిమా.మన ఊరి సినిమా. ఈ సినిమాను మీరంతా తప్పకుండా ఆదరిస్తారని తెలుసు. ఈ చిత్రంలో ప్రేక్షకులకు నచ్చే అన్ని అంశాలు ఉన్నాయి. ఒక చెట్టు గురించి కూడా మంచి మెసేజ్ ఇచ్చారు. ఆర్టిస్టులంతా బ్యూటిఫుల్ పర్ ఫార్మెన్స్ లు ఇచ్చారు. కథలో మంచి ఎమోషన్ ఉంది. రైతు గొప్పదనం గురించి చెప్పారు. ఒక్కటని కాదు మనల్ని ఆకట్టుకునే ఎన్నో అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి. ఈ సినిమా మనందరినీ కదిలిస్తుంది' అని తెలిపారు. 'మా సినిమాను ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులం దరికీ పెద్ద థ్యాంక్స్. ఇంకా చూడని వారు తప్పకుండా థియేటర్స్‌లో చూడండి. ఒక మంచి సినిమా చూసిన ఫీల్ పొందుతారు' అని హీరో శ్రీరామ్ చెప్పారు. నిర్మాత సురేష్ కొండేటి మాట్లాడుతూ, 'సినిమాకు మంచి విజయాన్ని అందించిన తెలుగు ఆడియెన్స్ కు థ్యాంక్స్. ప్రేక్షకుల నుంచి వస్తున్న రెస్పాన్స్ చూసి థియేటర్స్, స్క్రీన్స్ పెంచాం. ఇది ఒక మంచి ఫీల్ గుడ్ మూవీ. ఫ్యామిలీ ఆడియెన్స్ కు బాగా కనెక్ట్ అవుతుందని ముందునుంచీ నమ్మకంతో ఉన్నాం. ఆ నమ్మకాన్ని ప్రేక్షకులు నిజం చేశారు'. ఈ సినిమా ఇంకా మంచి విజయం సాధిస్తుంది' అని అన్నారు.


డార్లింగ్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో 'ఫౌజీ' ఒకటి. 'సీతారామం' ఫేమ్ హను రాఘవపూడి దర్శకత్వంలో రాబోతున్న ఈ మూవీ 1940ల నాటి స్వాతంత్ర్య పూర్వ కాలం నేపథ్యంతో తెరకెక్కబోతున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తుండగా.. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మాతలు రవిశంకర్, నవీన్ యెర్నేని ఈ భారీ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. చిత్రీకరణ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాను ఈ ఏడాది డిసెంబర్ 3న రిలీజ్ కాబోతున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించగా.. తాజాగా వాయిదా పడినట్లు క్లారిటీ ఇచ్చారు టీమ్. దీంతో ఫ్యాన్స్ కాస్త నిరుత్సాహం వ్యక్తం చేస్తుండగా.. తాజాగా దీనికి సంబంధించి అదిరిపోయే అప్డేట్ వచ్చింది. ప్రభాస్ ప్రస్తుతం ఫౌజీ చిత్రంపై పూర్తి దృష్టి సారించగా.. సినిమా విడుదల తేదీని వాయిదా వేసినప్పటికీ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అక్టోబర్ 23న ఒక ప్రత్యేక 'గ్లింప్స్'ను రిలీజ్ చేసేందుకు సిద్ధం అవుతున్నారట టీమ్. అలాగే ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న 'స్పిరిట్' నుంచి కూడా అక్టోబర్ 23న అఫీషియల్ పోస్టర్‌ను డిజైన్ చేశారట మేకర్స్. ఈ లుక్‌తో ఫ్యాన్స్‌కు పిచ్చెక్కడం ఖాయం అని సినీ వర్గాల నుంచి టాక్.


కొబ్బరి నీళ్లలో ఈ గింజలు వేసుకుని తాగితే అమృతమే..

ఉదయం ఎనిమిది దాటిందంటేనే సూర్యుడు సెగలు గక్కుతున్నాడు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఉక్కపోత, విపరీతమైన చెమట మనలోని శక్తిని నిలువునా లాగేస్తున్నాయి. కేవలం నీళ్లు తాగినా తీరని దాహం.. ఇలాంటి తరుణంలో కోల్పోయిన శక్తిని తిరిగి ఇచ్చే ఎలక్ట్రోలైట్లు, శరీరాన్ని లోపలి నుండి చల్లబరిచే ఔషధం కావాలి. అదే కొబ్బరి నీరు – సబ్జా గింజల అద్భుత కలయిక. భానుడి భగభగలు మొదలయ్యాయి. వేసవి తీవ్రత పెరగడంతో అధిక చెమట, తీవ్రమైన అలసట, నీరసం సామాన్యులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం ఒక పెద్ద సవాలుగా మారింది. అయితే ప్రకృతి ప్రసాదించిన కొబ్బరి నీరు, చలువ చేసే సబ్జా గింజల మిశ్రమంతో ఈ సమస్యలకు సులువుగా చెక్ పెట్టవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. డీహైడ్రేషన్‌కు అద్భుత పరిష్కారం: ఎండల వల్ల శరీరంలోని ఎలక్ట్రోలైట్లు వేగంగా తగ్గిపోతాయి. కొబ్బరి నీటిలో ఉండే పొటాషియం, సోడియం, మెగ్నీషియం శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. వీటికి సబ్జా గింజలను జత చేస్తే,
అవి నీటిని పీల్చుకుని జెల్ లాగా మారి, శరీరంలో ఎక్కువ సేపు తేమను నిలుపుతాయి. తద్వారా అలసట మాయమై, శరీరం రీఛార్జ్ అవుతుంది. జీర్ణక్రియకు రక్షణ కవచం:
ఈ పానీయం ఒక దివ్యౌషధం. సబ్జా గింజల్లో ఉండే అధిక పీచుపదార్థం పేగులను శుభ్రపరిచి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కొబ్బరి నీరు కడుపులోని మంటను తగ్గించి, ఎసిడిటీని నియంత్రణలో ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి వరం: ఊబకాయం లేదా అధిక బరువుతో బాధపడేవారికి ఇది ఉత్తమ ఎంపిక. సబ్జా గింజలు తీసుకున్నప్పుడు కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తాయి, దీనివల్ల అతిగా తినే అలవాటు తగ్గుతుంది. కొబ్బరి నీటిలో కేలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఉండదు. చర్మ సౌందర్యం.. రెట్టింపు




శక్తి: ఈ మిశ్రమం కేవలం ఆరోగ్యానికే కాదు చర్మ సౌందర్యానికి కూడా మేలు చేస్తుంది. శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపడం ద్వారా చర్మం కాంతివంతంగా మారుతుంది.

ఏ విటమిన్ ఏ వ్యాధి నుంచి రక్షిస్తుంది....?



విటమిన్లు అనేవి శరీరంలోని దాదాపు అన్ని విధులలో కీలక పాత్ర పోషించే ఆవశ్యక పోషకాలు. వాటి లోపం అనేక సమస్యలకు దారితీయవచ్చు. అందువల్ల, ఏ విటమిన్లు ఏ వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తాయో అర్థం చేసుకోవడం ముఖ్యం. విటమిన్లు శరీరానికి అవసరమైన పోషకాలు.. ఇవి మన మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. శరీరానికి శక్తిని అందించడానికి, అవయవాల సరైన పనితీరును నిర్వహించడానికి, రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. ప్రతి విటమిన్‌కు ఒక ప్రత్యేకమైన పని ఉంటుంది.. ఉదాహరణకు ఎముకలను బలోపేతం చేయడం.. మరికొన్ని చర్మ, కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. శరీరం చాలా విటమిన్లను స్వయంగా ఉత్పత్తి చేసుకోలేదు. కాబట్టి వాటిని ఆహారం ద్వారా పొందడం చాలా అవసరం. ఈ విటమిన్ల లోపం వివిధ ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. తగినంత మోతాదులో విటమిన్లను తీసుకోవడం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా, అనేక వ్యాధులను నివారిస్తుంది.. శరీర పనితీరును మెరుగుపరుస్తుంది. అందువల్ల, సమతుల్య ఆహారంలో విటమిన్లను చేర్చడం చాలా కీలకం. ఏ విటమిన్లు ఏ వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తాయి.. ఎముకలు, కండరాల బలానికి విటమిన్ డి, బి12 చాలా అవసరం.. అవి బలాన్ని అందించి, బలహీనత, ఎముకలకు సంబంధించిన సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. విటమిన్ ఎ, విటమిన్ ఇ దృష్టి, చర్మ ఆరోగ్యాన్ని కాపాడటానికి సహాయపడతాయి. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలోనూ, కళ్ళను రక్షించడంలోనూ ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. గుండె, మెదడు సరిగ్గా పనిచేయడానికి విటమిన్ బి6, బి12 చాలా అవసరం. అవి రక్త ప్రసరణను మెరుగుపరిచి, మానసిక ఆరోగ్యానికి తోడ్పడతాయి. విటమిన్ లోపాలను గుర్తించడానికి నిర్దిష్ట రక్త పరీక్షలు నిర్వహిస్తారు. వీటిలో విటమిన్ డి, విటమిన్ బి12, ఐరన్ ప్రొఫైల్, కాల్షియం పరీక్షలు ఉంటాయి. మీ లక్షణాల ఆధారంగా వైద్యులు తగిన పరీక్షలను సిఫార్సు చేస్తారు.

పుచ్చకాయ తింటూ గింజలు మింగేశారా?



వేసవిలో అధికంగా లభించే పుచ్చకాయలు రుచిగా ఉండటమేకాకుండా వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా ఎన్నో విధాలుగా సహాయపడుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి పుచ్చకాయ తినడం తప్పనిసరి. తీవ్రమైన వేడిలో శరీరాన్ని తాజాగా ఉంచడానికి పుచ్చకాయ కంటే మంచిన మరో ప్రత్యామ్నాయం లేదంటే అతిశయోక్తి కాదు. వేసవిలో పుచ్చకాయలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి రుచిగా ఉండటమేకాకుండా వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా ఎన్నో విధాలుగా సహాయపడుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి పుచ్చకాయ తినడం తప్పనిసరి. మంచిన మరో ప్రత్యామ్నాయం లేదంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే పుచ్చకాయలో 92 శాతం నీరు ఉంటుంది. ఇందులో విటమిన్లు, ఐరన్ కూడా పుష్కలంగా ఉంటాయి. పుచ్చకాయలో కేలరీల స్థాయి చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల మధుమేహ రోగులు కూడా పుచ్చకాయ హాయిగా తినవచ్చు.

ఈ పండ్లు తిన్నారంటే రోజంతా ఫుల్ ఖుష్



వేసవిలో చాలా మందికి నిస్సత్తువగా అలసిపోయినట్లు అనిపిస్తుంది. ఈ సమయంలో శరీరాన్ని ఎంత చల్లగా, తాజాగా ఉంచుకోవడానికి చాలా మంది శీతల పానీయాలు, కొబ్బరి నీళ్లు వంటివి తీసుకుంటూ ఉంటారు. అయితే ఎండలో చెమట రూపంలో ఒంట్లోని నీరంతా ధారగా కారుతుంది. దీని కారణంగా డీహైడ్రేషన్ సమస్య తలెత్తుతుంది. వేసవిలో మండే ఎండలు త్వరగా శక్తిని కోల్పోయేలా చేస్తాయి. దీంతో నిస్సత్తువగా అలసిపోయినట్లు అనిపిస్తుంది.
ఈ సమయంలో శరీరాన్ని ఎంత చల్లగా, తాజాగా ఉంచుకోవడానికి చాలా మంది శీతల పానీయాలు, కొబ్బరి నీళ్లు వంటివి తీసుకుంటూ ఉంటారు. అయితే ఎండలో చెమట రూపంలో ఒంట్లోని నీరంతా ధారగా కారుతుంది. దీని కారణంగా డీహైడ్రేషన్ సమస్య తలెత్తుతుంది. వేసవిలో వచ్చే ఈ సమస్య నుంచి బయటపడటానికి అధిక నీటితో పాటు కొన్ని రకాల పండ్లను కూడా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ పండ్లను తినడం ద్వారా శరీరంలో తగినంత నీటి శాతాన్ని కాపాడుకోవడానికి అవకాశం ఉంటుంది.
నారింజ పండ్లు నీరు అధిక శాతం ఉండే పండ్లు. వీటిల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. వీటిలోని అధిక నీటి శాతం వేడి వాతావరణంలో శరీరానికి మంచి హైడ్రేషన్‌ను అందిస్తుంది.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com